జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 16 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 08 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:25 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఓటర్-ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి15(ప్రజాజ్యోతి): ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం

మిగతా1 2లో..

## పసుపు ధర పెంచి రైతులను ఆదుకోండి

కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,మార్చి15(ప్రజాజ్యోతి): పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు

మిగతా 2లో..

# కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?

- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..
- 5000 స్కూల్స్ ను బీఆరెస్ మూసివేసింది
- 1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం
- బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారు
- అందుకే బతుకమ్మ చీరలను రద్దు చేశాం
- రోజా రొయ్యల పులుసు తినలేదా కేసీఆర్..
- 15నెలల్లో రెండుసార్లు హాజరు
- 57లక్షల జీతం మాత్రం జమ
- బీఆరెస్ మార్చురీలో ఉందని అన్నాను
- కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం
- కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలి
- కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి..
- మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటాం
- రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎప్పుడైనా చర్చకు సిద్ధం
- కేసీఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు
- సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన
- రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బీఆర్ఎస్ వాకౌట్
- గుత్తా సుఖేందర్‌రెడ్డి తాతా మధుపై అసహనం
- గుత్తా తీరును తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత

ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాం

### ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం

### రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం..

హైదరాబాద్,మార్చి15(ప్రజాజ్యోతి): గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి చాలా అంశాలపై స్పందించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఓడించిన ప్రజలే తప్పు చేశారని బీఆరెస్ నేతలు అంటున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలను తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు వాళ్ల స్టేచర్‌పైన ఉన్న ఆలోచన తెలంగాణ ఫ్యూచర్ పైన లేదా అని నిలదీశారు.ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీఆరెస్ మార్చురీలో ఉందని తాను మాట్లాడినట్టు వివరణ ఇచ్చారు. దాన్ని కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు కేసీఆర్‌ను అనేంత కుంచిత బుద్ధి తనకు లేదన్నారు. కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి.. మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటామని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సభలో ఉండి వారి అనుభవంతో సూచనలు ఇస్తే వాటిని తీసుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు రేవంత్. నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నవాళ్ళు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాలను భర్తీ చేయలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే 57,924 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. వాళ్ల హయాంలో 22.9 శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను %ా% 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర తమదని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని యూనివర్శిటీ వీసీల నియామకం సామాజిక వర్గాల వారిగా ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశామన్నారు. వీసీ లిస్టు తీద్దాం.. మేం సామాజిక న్యాయం చేసింది నిజమో కాదో చూద్దామన్నారు. విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించానని వాళ్లకు కోపం ఉండొచ్చన్నారు రేవంత్. కానీ కుల దురహంకారం ప్రదర్శించడం న్యాయమా? అని ప్రశ్నించారు. గవర్నర్, స్పీకర్‌లను గౌరవించరు%ా% ఏకవచనంతో సంబోధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని సమర్థించుకుంటూ ధర్నాలు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు.. దావత్‌లు ఇచ్చే దోస్తులేనా బీఆరెస్‌కు కావాల్సింది అని నిలదీశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆరెస్‌కు పట్టదా అని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై కేసీఆర్‌తో

మిగతా 2లో..

### రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

- చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి
- జర్నలిజం ముసుగులో విషసంస్కృతి
- సమాజానికి చీడపురుగులా తయారైయ్యారు
- ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా?
- వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుంది
- ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకుంటున్నాం
- లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుంది
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి15(ప్రజాజ్యోతి): రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది

మిగతా 2లో..



## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

తెలంగాణకోసం పదవులు వదులుకున్న చరిత్ర మాది

పదవులకోసం వెంపర్లాడిన వ్యక్తి ఉత్తమ్

మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్,మార్చి15(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు

మిగతా 2లో..

## జన జీవనంలోకి మావోయిస్టులు

భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు

భద్రాద్రి కొత్తగూడెం,మార్చి15(ప్రజాజ్యోతి): తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్పీఎఫ్ వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన

మిగతా 12లో..



# హైపర్‌లూప్ ట్రైన్ రాబోతుంది

### బుల్లెట్ ట్రైన్‌కు ధీటుగా భారత్‌లో హైపర్‌లూప్.. ప్రయోగాత్మక దశలో ప్రాజెక్టు

న్యూఢిల్లీ, మార్చి15(ప్రజాజ్యోతి): భారతీయ రైల్వే సహకారంతో చెన్నై ఐఐటీ టీమ్ 422 మీటర్ల హై స్పీడ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం చేసింది. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ హైపర్ లూప్ ప్రాజెక్ట్‌ను సందర్శించి పురోగతిపై సమీక్షించారు. హైపర్ లూప్ ట్రాక్ ప్రాజెక్ట్‌లో పురోగతిపై హర్షం వ్యక్తం చేశారాయన. ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో కృషి చేస్తున్న చెన్నై ఐఐటీ టీమ్‌ను అభినందించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు రెండు విడతలుగా కేంద్రం దాదాపు 18 కోట్లు మంజూరు చేసింది. మూడో విడతగా మరో 8 కోట్ల నిధులను ప్రకటించారు.

చెన్నై ఐఐటీ ప్రొఫెసర్లు..స్టూడెంట్స్‌తో ఇంటారాక్టయ్యారు అశ్వినీ వైష్ణవ్. వేగంతో పాటు భద్రతకు ప్రాధన్యాతను ఇస్తూ ఈ ప్రాజెక్ట్‌ను సక్సెస్ చేయాలని సూచించారు . హైపర్‌లూప్ అంటే వేగంగా ప్రయాణించేందుకు తయారుచేసే హైస్పీడ్ ట్రాక్ , ప్రత్యేకంగా విద్యుదయస్కాంత ట్రాక్‌ను తయారుచేస్తారు .ఒక ప్రత్యేకమైన ట్యూబ్‌లో ఈ ట్రాక్ ఉంటుంది. ఈ హైపర్‌లూప్‌లో రైళ్లు గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తాయి. మరింత అభివృద్ధి చేస్తే ఈ హైపర్‌లూప్ గంటకు 12వందల కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. ఒక ట్యూబ్‌లో వ్యాక్యూమ్ సృష్టించడం ద్వారా ఇది పరుగులుదీస్తుంది. ప్రస్తుతం ఇది ప్రయోగాత్మక దశలో ఉంది.

## అసదుద్దీన్ దేశం వదిలిపోయేలా చేస్తా

రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి15(ప్రజాజ్యోతి): బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ

## అమెరికాలో తుపాన్ బీభత్సం..

విరుచుకు పడుతున్న టోర్నడోలు.. ఐదుగురు దుర్మరణం

టెక్సాస్,మార్చి15(ప్రజాజ్యోతి): అమెరికా పెను తుపాన్ కారణంగా గజగజా వణికిపోతోంది. పెద్దెత్తున టోర్నడోలు విరుచుకుపడుతున్నాయి. దుమ్ముధూళితో కూడిన బలమైన గాలులు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లో 100కుపైగా కార్చిచ్చులు చెలరేగాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు ఐదుగురు

మిగతా 2లో..

# విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

### స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం

హైదరాబాద్,మార్చి15(ప్రజాజ్యోతి): అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన

మిగతా 12లో..



# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ..వారి సంక్షేమ పోలీసుల ధ్యేయం...

## మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్





**బెల్లంపల్లి, మార్చి 15(ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ మరియు స్నోమ్యాన్ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా "పోలీస్ మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్, ఫైవ్ ఇంక్లైన్ మరియు నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గూడెం లకు చెందిన 365 కుటుంబాలకి, ఒక్కొక్క కుటుంబం కి 5కిలోల బియ్యం, 5కిలోల గోధుమ పిండి, 2 కిలోల పప్పు ను అందచేశారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ... పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల ప్రజలతో పోలీసు అనుసందంగా ఉండడం మరియు వారిని విద్య వైద్య



సదుపాయాలు అందే విధంగా చేస్తూ వారు ముందుకు వెళ్లే లాగా అండగా ఉండేలా ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని, గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. గిరిజనుల శ్రేయస్సుకు పోలీసులు ఎప్పుడు కృషి చేస్తారన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆశ్రయ చేసుకుని కొన్ని సంఘవిద్రవశక్తులు ప్రలోభాలకు గురిచేసి చెడు మార్గాల వైపు ప్రోత్సహించేలా చేస్తారని ప్రలోభాలకు లోను కాకుండా మంచిని ఎంచుకొని సమాజ శ్రేయస్సు కృషి చేయాలన్నారు. అనంతరం ఆదివాసి గిరిజనులతో కలిసి సహాపంక్తి భోజనాలు చేశారు. గత సంవత్సరంలో ఈ ప్రాంతం వారికీ రాబిన్ ఫుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి సహకారంతో 69 కుటుంబాలకి నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, మాదారం ఎస్సై సౌజన్య తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, కన్నెపల్లి ఎస్సై గంగారం భీమిలి ఎస్సై విజయ్ కుమార్, రాబిన్ వుడ్ ఆర్మీ హైదరాబాద్ సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.

## కాన్షిరాం జయంతి సందర్బంగా పళ్ళ పంపిణి



**బెల్లంపల్లి, మార్చి 15(ప్రజాజ్యోతి) :** బహుజన సూర్యుడు ,బహుజన పీత, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 91 వ జయంతి సందర్భంగా శనివారం రోజున తాండూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బీఎస్పీ బెల్లంపల్లి నియోజక వర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్ మరియు బీఎస్పీ తాండూర్ మండల అధ్యక్షులు దుర్గం రాజశేఖర్ పేషంట్ లకు పళ్ళు పంపిణి చేయడం జరిగింది.

## స్పష్టమైన జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

: కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ ఈ.ఆర్.ఓ.లు శ్రీనివాస్రావు, హరికృష్ణ, డి.చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారి కె.వై.ప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2025లో భాగంగా ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తు ఫారాలు 6, 7, 8 ల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై వచ్చే దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 271, బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో 419, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో 596 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, 2, 3 రోజులలోగా ఈ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు కేటయించిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలు అందించాలని, ఓటరు జాబితాలో మృతి చెందిన వారి వివరాలను బూత్ స్థాయి అధికారి, రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి తొలగించడంతో పాటు 2, 3 ఎపిక్ కార్డులు కలిగిన వారి వివరాలను పరిశీలించి తొలగించాలని తెలిపారు. ఒక కుటుంబానికి చెందిన అరత గల ఓటర్లు అందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మినిట్స్ ఆఫ్ మీటింగ్ సంబంధిత వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వివరాలు ఈ-మెయిల్ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# చదువులో వెనుకబడిన విద్యా ర్థులు రాణించేందుకు ఆర్టి ఫీషి యల్ ఇంటలీ జెన్స్ ప్రొగ్రాం

• జిల్లా కలెక్టర్ రాజర్షి షా • తాటి గూడ ప్రైమరీ స్కూల్లో ప్రారంభం





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 15, (ప్రజా జ్యోతి) :** చదువులో వెనుకబడిన విద్యా ర్థులు మరింత రాణించేందుకు ప్రభుత్వం కొత్తగా ఆర్టిఫిసియ ల్ ఇంటలీ జెన్స్ ప్రోగ్రాం ను ప్రా రంభించిందని జిల్లా కలెక్టర్ రా జర్షి షా తెలిపారు. శనివారం (ఎఫ్ ఎల్ ఎన్ )ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రాం ను అది లాబాద్ రూరల్ తాటిగూడ ప్ర భుత్వ ప్రైమరీ స్కూల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారం భించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రా థమిక తరగతుల విద్యార్థుల కోసం వారు చదువులో ముం దుండటానికి ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నదని, అందులో భాగంగానే మొ దట 6 జిల్లాల్లో ఏవన్ ఆధారి త ఆన్ లైన్ లెర్నింగ్ ప్రాసెస్ ప్రారంభించిందన్నారు. అక్కడ విజయవంతం కావటంతో మి గిలిన 27 జిల్లాల్లో శనివారం (15)నుండి నాలుగు ప్రైమరీ స్కూల్ లో ప్రారంభించడం జరి గిందన్నారు. 3,4,5 తరగతుల విద్యార్థుల అభ్యాస సామర్థ్యా లను బలోపేతం చేయుటకు ఏక్ స్టెప్ అనే ఆర్గనైజేషన్ తో కలిసి ఏఎక్స్ ఎల్ అనే ఏ వన్ ఆధారిత వెబ్సైట్ ద్వారా వి ద్యార్థులకు బోధించడం జరు గుతుందని అన్నారు. ఈ సంద ర్భంగా తల్లిదండ్రులు విద్యార్థు ల చదువుపట్ల అశ్రద్ధ చేయ కుండా ప్రతీ రోజూ పాఠశాల లకు పంపించాలని అన్నారు. ఏ వన్ ద్వారా భాషలలో, గణి తంలో వెనుకబడిన విద్యార్థు లను తక్కువ సమయంలో సి గ్రేడ్ నుండి ఏ గ్రేడ్ కు మార్చువచ్చుని, ఏవన్ గురించి పేరెంట్స్ కు వివరించారు. ఈ కార్యక్ర మంలో డీఈవో ప్రణీత, పాఠశా ల ప్రధానోపాధ్యాయులు నారా యణ, కోర్సు ట్రైనీ, ఎంఈఓ మనోహర్, ఏఎస్ఓ శ్రీకాంత్, ట్రైనీ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ అంతర్జాతీయ సైన్స్ సదస్సుకు శ్రీవల్లి ఎంపిక




- మంచిర్యాల జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం
- తెలంగాణ నుండి ఎంపికైన ముగ్గురిలో శ్రీవల్లి ఒకరు..
- శ్రీవల్లికి పలువురి అభినందనలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 15 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో శ్రీ చైతన్య పాఠశాల, మంచిర్యాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని సాయిలు సాయి శ్రీవల్లి పాఠశాల స్థాయి విద్యార్థుల వినూత్న ఆలోచనలను పంచుకునే అంతర్జాతీయ వేదిక జపాన్ 'సుకురా' సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి ఎంపికైం దని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. యాదయ్య తెలిపారు. మన దేశం నుంచి సుకురాకు 54 మంది విద్యార్థులను కేంద్ర సైన్స్, టెక్నాలజీ శాఖ ఎంపిక చేసింది. తెలంగాణ నుంచి 3 విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన ముగ్గురిలో మన జిల్లా విద్యార్థిని శ్రీవల్లి ఉంటడం జిల్లాకు గర్వకారణం. వీరి ఆవిష్కరణ లకు ఆకర్షితులై జపాన్ ప్రభుత్వం సకురా సైన్స్ హై స్కూల్ ప్రోగ్రాం ద్వారా వారి దేశ సందర్శనకు అవకాశం కల్పించింది అక్కడి నూతన సాంకేతికతను దగ్గరుండి తెలుసుకొని శాస్త్రీయ నూతన ఆలోచనలు, ఆవిష్కరణ రూపకల్పనకు తమ సృజనాత్మ కతను పెంపొందించుకునేందుకు ఆహ్వానం పలికింది. ఎంపికైన విద్యార్థుల బృందం జూన్ 15 నుండి 21వరకు జపాన్ లో పర్యటిం చనుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం మొత్తం ఖర్చును భరించ నుంది. జాతీయస్థాయి ఇన్స్పైర్ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులు 15 సంవత్సరాల వయసు కలిగి ఉండి, 10 నుంచి 12 తరగతిలో చదువుతున్న విద్యార్థులకు ఈ జపాన్ సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తారు. ఈ కార్యక్రమానికి అన్ని అరతలు సాధించి శ్రీవల్లి అవకాశం అందుకుంది. ఎంపిక విధానం: జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని సాయిలు సాయి శ్రీవల్లి స్త్రీల యొక్క నెలవారి రుతుక్రమం ప్రక్రియలో వినియోగిస్తున్న రసాయనిక శానిటరీ పాడ్ వల్ల ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపాలని శ్రీస్ రుతుమిత్ర కిట్ పరికరం సొంతంగా రూపొందించింది. రుతుక్రమ సమయంలో రసాయనిక శానిటరీ ప్యాడ్ వినియోగ సమస్యలు దూరం చేసేం దుకు బట్ట ప్యాడ్ వినియోగం, వాటిని సులభంగా శుభ్రపరిచే పరికరము తయారు చేసి జాతీయ స్థాయి ఇన్స్పైర్ పోటీలకు ఎంపికయి, ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో నిర్వహించిన 9వ జాతీయ స్థాయి ఇన్స్పైర్ 2020-21 పోటీలలో పాల్గొని, అంద రిని ఆకట్టుకొని ఉత్తమంగా నిలిచింది. అంతేకాక దేశంలోని సామాన్య వ్యక్తుల సృజనాత్మకతను గుర్తించడం, గౌరవించడం, సత్కరించడం లక్ష్యంగా డిల్లిలోని రాష్ట్రపతి భవన్లో నిర్వహిం చిన ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఇంటర్ ప్యునర్షిప్ 2023 ఫైన్ కార్యక్రమంనకు కూడా ఆహ్వానం అందిపుచ్చుకుని ఆ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారితో ప్రత్యేక అభినందనలు పొందింది. ప్రాజెక్టు రూపకల్పన పై తన ఆలోచన అనుభవాలను శ్రీవల్లి రాష్ట్రపతితో ముచ్చటించారు. జపాన్లో జరిగే అంతర్జాతీయ సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని సాయి శ్రీవల్లిని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి ఎస్. మధుబాబు, సెక్టరాల్ అధికారులు శ్రీనివాస్, చౌదరి, సత్యనారాయణ మూర్తి, యశోధర, శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం అరవింద్ రెడ్డి, ప్రిన్సిపల్ జోబిన్లు అభినందించారు.

### పీఎంసీ పథకం దుర్వినియోగం చేసిన

# ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

టిజివిపి రాష్ట్ర ఆర్గనైజర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 15, (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పిఎంసి పథకం కింద పరి శోదాత్మక విహార యాత్రకు తీసుకెళ్లాల్సి ఉంది. కానీ ఉపాధ్యాయులు పరి శోదాత్మక విహారయాత్ర కాకుం డా కేవలం వినోదానికే పరిమి తం చేస్తూ, విద్యార్థుల దగ్గర నుండి రూ 600 రూపాయలు చొప్పున డబ్బులు వసూలు చే సి కేంద్ర ప్రభుత్వ పథకాన్ని దు ర్వినియోగం చేయడం సిగ్గు చే టు అని టీజీవిపి రాష్ట్ర ఆర్గనై జర్ సెక్రెటరీ, ఉమ్మడి జిల్లా అ ధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమా ర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎవరైతే ఉపా ధ్యాయులు, ప్రిన్సిపాల్ లను విధుల నుంచి తొలగించాలని, జిల్లా యంత్రాంగం స్పందించి సమగ్ర విచారణ జరిపి దో ష లను కఠినంగా శిక్షించాలి కానీ జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చి ఎడి శ్రీనివాస్కు ఎచ్ఏంను సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు పం పినా కానీ అక్కడ ఏదో కితా బు జరిగినట్టు ఉందని, ఇలాం టి వారికి ఏదో విధంగా సపోర్ట్ చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఎచ్ఏంతో పాటు విద్యా ర్థులతో అసభ్యంగా ప్రవర్తించి న వారిపై కాకుండా అలాగే ఇ లాంటి కారణాలకు అనుగు ణంగా వ్యవహరించిన పాఠశాల ఎచ్ ఏం ను కూడా సూత్ర ధారులు ప్రతి ఒక్కరినీ సస్పెండ్ చేయాలని, లేని పక్షంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆ ధ్వర్యంలో ఆందో ళన చేపడ తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాన్ని దుర్వినిగం చేసిన ఉపాధ్యాయులపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, కొట్టురి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## వార్డ్‌లో కుక్కలను నియంత్రించాలి



**నిర్మల్ అర్బన్ మార్చి 15 ప్రజా జ్యోతి :** నిర్మల్ పట్టణంలోని సరద్ మహల్ కాలనీలో కుక్కలు ఎక్కువై వీధి గుండా వెళ్లే వారిని ఇబ్బంది లకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకలు యండి జఫర్ శనివారం నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి చర్యలు చేపడుతుమని పేర్కొన్నారు. ఇందులో అమిన్ బాబ తదితరులు ఉన్నారు.

## ఘనంగా 91వ కాన్సిరాం జయంతి వేడుకలు



**నిర్మల్ అర్బన్ మార్చి 15 ప్రజాజ్యోతి :** శనివారం నిర్మల్ పట్టణంలో మాన్యవర్ కాన్సిరాం 91వ జయంతి కార్యక్రమాన్ని మాదిగల అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కాన్సిరాం పంజాబ్ నుండి పూణే కు ఉద్యోగం చేసుకోవడానికి రావడం జరిగిందన్నారు. ఒక రూపాయి కూడా సంపాదించుకోకుండా తన జీవితాన్ని బహుజనుల కోసం అంకితం చేసిన గొప్ప మేధావి ఆయన అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన బాటలోనే నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగల అంబేద్కర్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నిగులపు లింగన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడగల రాజేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకే ప్రభాకర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్డిగా లక్ష్మణ్, ఎంహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి విష్ణు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 91వ కాన్సిరాం జయంతి వేడుకలు

**నిర్మల్ అర్బన్ మార్చి 15 ప్రజాజ్యోతి :** శనివారం నిర్మల్ పట్టణంలో మాన్యవర్ కాన్సిరాం 91వ జయంతి కార్యక్రమాన్ని మాదిగల అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కాన్సిరాం పంజాబ్ నుండి పూణే కు ఉద్యోగం చేసుకోవడానికి రావడం జరిగిందన్నారు. ఒక రూపాయి కూడా సంపాదించుకోకుండా తన జీవితాన్ని బహుజనుల కోసం అంకితం చేసిన గొప్ప మేధావి ఆయన అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన బాటలోనే నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగల అంబేద్కర్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నిగులపు లింగన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడగల రాజేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకే ప్రభాకర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్డిగా లక్ష్మణ్, ఎంహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి విష్ణు, తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ బౌద్ధ సమ్మేళనానికి బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ ఎంపిక



**వాంకిడి, మార్చ్ 15 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ వాంకిడి ఈ నెల 16 నుండి 22 వరకు భూటాన్ దేశంలో నిర్వహించే అంతర్జాతీయ బౌద్ధ సమ్మేళనానికి వాంకిడి వాసి,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్ ఎంపికయ్యారు.భారత దేశం నుండి హాజరవుతున్న 35 మంది డెలిగెట్స్ లతో పాటు,ఆసిఫాబాద్ జిల్లా తరపున హరవుతున్నట్లు తెలిపారు.ఈ సమ్మేళనంలో వారం రోజులపాటు భగవాన్ బుద్ధుదు,బౌద్ధ మత సిద్ధాంతలపై శిక్షణ ఉంటుందని,అనంతరం బౌద్ధ గురువులతో కలసి బౌద్ధ అరామాల సందర్శన ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యంత ఆనందకరమైన దేశంగా వరల్డ్ మ్యాప్ ఆఫ్ హ్యాపీనెస్ 2000 గా గుర్తించబడిన సందర్భంగా చివరి రోజు ఆ దేశ రాజుకు ఇంటర్నేషనల్ బుద్ధిష్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఉండే అభినందన సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

## అదృశ్యమైన మహిళను కుటుంబసభ్యులకు అప్పగించిన పోలీసులు



**బేజ్జూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి):** మండలంలోని మర్థిడి గ్రామానికి చేందినా జనగామ లలిత ఎడు నేలల క్రితం నుండి కనబడకపోవడంతో కుటుంబసభ్యులు పోలిస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. బాదితురాలు ఆచూకి లబించడంతో శనివారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్




**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 15, (ప్రజా జ్యోతి) :** నూతనంగా ఎన్నికైన ఖానా పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సం క్షేమానికి కృషి చేయాలని ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెద్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఉట్నూ రు మండల కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన వ్యవసా య మార్కెట్ కమిటీ పాలక వ ర్గ సభ్యులు ఎమ్మెల్యే వెద్మ బొ జ్జు పటేల్ ని మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అ నంతరం ఎమ్మెల్యే నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని శాలువాతో స త్కరించి,శు భాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజా క్షే త్రంలో ఉంటూ ప్రజల సమస్య లను తెలుసుకుంటూ,ఆ సమ స్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానా న్ని కల్పిస్తుందన్నారు. నూత నంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి పాటు పడా లని అన్నారు.రైతు లేనిది దేశం లేదని, రైతులే ఈ దేశానికి వె న్ను ముకలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన వ్యవ సాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిడ్జింత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 15:నారాయణ పేట జిల్లా కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం సరైన సమయానికి అందుతుందా...? లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్యతగా లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల తరగతి పరిశీలించి సబ్జెక్టు వారీగా పురోగతిని అడిగి,ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని చెవిలో పెట్టుకొని విన్నారు. విద్యార్థులతో ముఖా ముఖి ప్రశ్నలను అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయో పార్క్ లో నాటిన మొక్కలను, వాటి పరిరక్షణ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమయ్యారు. పూర్తి స్థాయిలో పార్క్ ను సంసిద్ధం చేయాలన్నారు. అందుకు తగిన నీటి ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోరు విషయమే ఉపాధ్యాయులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి,ఎంపీడీఓ ను దానికి సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు ధరించిన ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్ విషయమై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, లాజర్ ,విజయ్, సుజాత, దేవేంద్రప్ప, రంగ శ్రీనివాస్,కె.శ్రీనివాస్, నగేష్, వెంకట్రాములు, ఆనందం, రామకృష్ణ, వరలక్ష్మి, హన్మంతు, షఫీ, పీడీ కతలప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



గద్వాల మార్చి 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ అధ్యక్షతన శనివారం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ దగ్గర 4వ,రోజు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ముఖ్య అతిథులుగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బి.శంకర్ మాదిగ దీక్ష శిబిరానికి చేరుకొని మద్దతు తెలుపుతూ సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయవద్దని వెంటనే అసెంబ్లీలో ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ గజిట్ ను విడుదల చేయాలి. ఎబిసిడి వర్గీకరణ జరిగిన తర్వాతనే అన్ని ప్రభుత్వ ఉద్యోగాల ఫలితాలను ప్రకటించాలి,టి జి పి ఎస్ సి తీసుకున్న నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలి. గత సంవత్సరం ఆగస్టు 01న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారాలు రాష్ట్రాలకు ఉంటుదని ప్రకటించిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు. డా.జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్టంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపైగా ఉన్న మాదిగలకు రావాల్సింది 11 శాంతం అయినప్పటికీ 9 శాతానికి కుదించారు. మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులానికి దొచిపెడుతుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వపై అగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు సమ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎస్సీలను ఎబిసి లుగా వర్గీకరణ చేసినారు. దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. దీనిని వెంటనే రద్దుచేసి ఎబిసిడి లుగా వర్గీకరణ చేయాలి,అలా చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఆమరణ దీక్షలకు సిద్దపడుతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో మాదిగలు తగిన మూల్యం చెల్లిస్తారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ%పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు అశోక్ మాదిగ, అడ్డాకుల మోషన్న మాదిగ,ఆంజనేయులు మాదిగ, జిల్లా కో కన్వీనర్ లు గంజిపేట్ పరుష,బండారి డేవిడ్,గట్టు మండల అధ్యక్షులు బల్గేర ఏసన్న మాదిగ,మల్దకల్ మండల మాజీ అధ్యక్షులు తిమ్మన్న మాదిగ కె.టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ, ఐజ హనుమంతు, మైనార్టీ నాయకులు టవర్ మగ్బులు, మున్నూరు కాపు సంఘం నాయకులు సీసాల వెంకటరెడ్డి, బి హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, బి.కె.నరసింహులు బి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎం.డి.అబ్దుల్ శుభాన్,ఎం.డి.అరీఫ్,తిమ్మారెడ్డి,పి హెచ్ పి ఎస్ మహిళా విభాగం సినియర్ నాయకురాలు మంజుల, తిరుపతమ్మ , మహేశ్వరి, మసీదు తాయప్ప, నక్కలి నరసింహులు, పాంటన్న, లక్ష్మన్న, నాగరాజు, జయన్న, రంగప్ప ,మాషప్ప, గోపి, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరువలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి

- రోగులపై వైద్యులపై పెచ్చులుడు పడుతున్న వైనం
- 30 పడకల భవనమును గాలికి వదిలేసిన ప్రభుత్వం
- వర్షాకాలంలో ఆస్పత్రి గదిలోకి నీరు చేరుతుంది
- గద్వాల జిల్లా అధ్యక్షుడు బిజెపి పార్టీ నాయకుడు ఎస్ రామచంద్రారెడ్డి





అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి15: అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల కేంద్రములో ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన,భారతీయ జనతాపార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఎస్,రామచంద్రారెడ్డి అయిజ పట్టణ అధ్యక్షుడు కంపాటి భగత్ రెడ్డి మరియు బిజెపి నాయకులతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించడం జరిగింది. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ..ఐజా లో ఉన్న ప్రభుత్వాసుపత్రి భవనం శిథిలావస్థకు చేరింది. దాదాపు అన్ని చోట్ల ఆసుపత్రి భవనంలో పెచ్చులూడుతోంది పలు గదుల్లో పైకప్పు పెచ్చులూడి రోగులపై వైద్యులపై పడుతున్నాయి. వర్షాకాలంలో గదుల్లోకి నీరు చేరుతోంది. కనీస మరమ్మతులు కూడా చేయలేకపోతున్న పాలకులు పట్టించుకోకపోవడంతో చాలా గదుల్లో గోడలు నెర్రెలు భారాయి. పైకప్పు దెబ్బతిని పెచ్చులుడుతున్నాయి. స్లాబ్ లో ఇనుప కడ్డీలు తుప్పు పట్టి విరిగి బయటకి కనిపిస్తున్నాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు మరియు సిబ్బంది భయాందోళనలో ఉన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 30 పడకల భవనం నిర్మాణంలో ఉన్న పనులనుగాలికొదిలేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకోనిమరమ్మతులపై దృష్టి సారించాలని మరియు 30 పడకల ఆసుపత్రిని పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్,పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,వీరేష్ గౌడ్, నరసింహులు,రఘు, రాజశేఖర్,చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలలు కనే ప్రతి ఒక్కరూ వాటిని నిజం చేసుకునే ధైర్యం పట్టుదల కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్









గద్వాల మార్చి 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):విద్యార్థులు తమ ప్రతిభను పట్టుదల, నిరంతర శ్రమ,దృఢసంకల్పం పెంపొందించుకుంటే, జీవితంలో ఏ లక్ష్యమైనా సాధించగలరని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శనివారం ఎర్రవల్లిలోని సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల గ్రామీణ ప్రాంతంలోని సీబీఎస్ఈ పాఠశాలగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. 2009 నుంచి ప్రతి సంవత్సరం 100% ఫలితాలను సాధిస్తున్న ఈ పాఠశాల, ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ తమ విద్యాభ్యాసం, యూ పీ ఎస్ సి సాధన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ,"కలలు కనే ప్రతి ఒక్కరూ వాటిని నిజం చేసుకునే ధైర్యం, పట్టుదల కలిగి ఉండాలన్నారు". మీరు ఎక్కడి నుండి వచ్చారో కాదు,మీ లక్ష్యం ఎంత గొప్పదో, దాని కోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుందని అన్నారు విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా, క్రీడలు, శారీరక విద్య, మౌలిక నైపుణ్యాల్లో కూడా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఇప్పటి తరం విద్యార్థులు ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని,10వ తరగతి, 12వ తరగతిలో విఫలమయ్యారని నిరాశకు లోనవ్వడం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఓటమిని స్వీకరించి, దాన్ని సవాల్‌గా తీసుకొని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి తాజా సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా విద్యలో మరింత ఉత్తమంగా రాణించవచ్చని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి,వారి అభివృద్ధికి అండగా నిలవాలని కలెక్టర్ సూచించారు. సరైన ప్రోత్సాహం అందించడంతో విద్యార్థులు సమగ్రంగా ఎదిగి విజయాన్ని సాధించగలరని తెలిపారు. అనంతరం గత ఏడాది సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్ తల్లిదండ్రులకు కలెక్టర్ మిమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసాన్ని ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా మార్చేందుకు ఏఐ కీలకంగా సహకరిస్తుంది

- జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్







గద్వాల మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం ద్వారా బోధనను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. శనివారం ఎర్రవల్లి మండలంలోని కొండేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ ఏఎక్స్ఎల్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఏఐ ఆధారిత బోధన పద్ధతులను వీక్షించి, ఉపాధ్యాయులకు సూచనలు అందించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాసాన్ని ఆకర్షణీయంగా,ఇంటరాక్టివ్‌గా మార్చేందుకు ఏ ఐ కీలకంగా సహకరిస్తుందని అన్నారు. విద్యార్థుల స్థాయిని అంచనా వేసి, వారికి అనుకూలమైన అభ్యాస విధానాలను రూపొందించి, బోధనను మరింత ప్రభావవంతంగా చేస్తుందని పేర్కొన్నారు. 26 ప్రభుత్వ పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా ఏఐ తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. పాఠశాలల్లో కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పూర్తి స్థాయి ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల కోసం సమర్థవంతంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల కోసం సమర్థవంతంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ నరేష్, ఎంఈవో అమీర్పాష, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, జిల్లా కోఆర్డినేటర్ ఎస్తర్ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు





గద్వాల( ప్రజాజ్యోతి) మర్చి 15:ధరూర్ మండలం వానపల్లె గ్రామానికి చెందిన గుడ్డి తిమ్మన్న (44) సం" అనారోగ్యంతో మృతి చెందాడు,విషయం తెలుసుకున బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరివెంట,డి,శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,శ్రీ రాములు,గంజిపేట రాజు,తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య,బోరు రాములు,ధరూర్ రవీందర్,ఆంజనేయులు,రంగా స్వామి,కామేష్ మరియు తదితరులు ఉన్నారు.

## లేడీ అఘోరి అలంపూర్‌లో హల్‌చల్ సృష్టిస్తున్న నాగు సాధువు

- దర్గాను పడగొడతానంటున్న లేడీ అఘోరి
- అక్కడికి వెళ్లొద్దంటూ అడ్డుకున్న పోలీసులు





అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 15: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో శనివారం రోజున ఉండవెల్లి మండలం బైరాపురం స్టేజి సమీపంలో,సనాతన ధర్మం పేరుతో తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న లేడీ అఘోరి నాగసాధువు ఆలయ సమీపంలో దర్గాను తొలగిస్తానని సోషల్ మీడియా ద్వారా సంచలనం సృష్టిస్తుంది ఇట్టి విషయం తెలుసుకున్న పోలీసులు అఘోరి నాగసాధువును అడ్డుకున్న పోలీసులు అఘోరి నాగుసాధువును మీరు ఇక్కడ నుండి వెళ్ళిపోవాలంటూ చెపుతుంటే వెళ్లకుండాగా ఉంటే అరెస్టు చేసి తమ వాహనంతో పాటు హైదరాబాద్ కు తరలించడం జరిగింది.

## వినియోగదారుల హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు



వనపర్తి టౌన్, మార్చి 15 (ప్రజా జ్యోతి): వినియోగదారులు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మార్చి 15, ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్లోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో వినియోగదారులకు హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వినియోగదారులు ఎక్కడైనా ఏవైనా వస్తువులు కొనేటప్పుడు వాటి నాణ్యత ప్రమాణాలు, ఎక్స్పైరీ డేట్ వంటివి జాగ్రత్తగా చెక్ చేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో ఆన్లైన్ వేదికగా చాలా మోసాలు జరుగుతున్నాయని, ఒకవేళ వినియోగదారులు ఏదైనా కొనుగోలు చేసి మోసపోయినట్లయితే ఆన్లైన్ ద్వారానే వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చునని తెలిపారు. డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని, అదేవిధంగా వర్చువల్ హియరింగ్ ద్వారా సకాలంలో సత్వర న్యాయం పొందవచ్చని చెప్పారు. ఈ సేవల విషయంలో అందరూ అవగాహన కలిగి వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డీటీ లు, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు



హసన్ పర్తి, మార్చి-15 (ప్రజాజ్యోతి) : హసన్ పర్తి మండలానికి చెందిన మాజీ ఎర్రగట్టుగుట్ట దేవస్థాన చైర్మన్ బల్సుకురి. శ్రీనివాస్ యొక్క తల్లి గారైన బల్సుకురి. వనమ్మ దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి. వెంకట్రామ్ నరసింహారెడ్డి వారితోపాటు %ఆజ్బుఐ% చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి,మాజీ వైస్ %ఖఆఆ% బండ రత్నాకర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, శ్రీరామ్,పుల్ల రవి,మదన్ గౌడ్,జగన్ మోహన్ రెడ్డి, రాజు,రామ్ రెడ్డి మరియు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేసవిలో రైతులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

- కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు



మరిపెడ, మార్చి 15 (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండనున్నట్లు రాష్ట్ర వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో రైతాంగం,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ క్షేత్రాలకు పనుల కోసం వెళ్లే రైతులు కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు సూచించారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా రైతులు ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లాలని సూచించారు. మరో మూడు రోజులపాటు ఇదే విధంగా వాతావరణం ఉంటుందన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు అవసరం అన్నారు.పంటలకు సంబంధించి వ్యవసాయ అధికారులు సూచించిన సలహాలు పాటించాలని,ఎండ సమయాల్లో విద్యుత్ మోటార్లు ఎక్కువ సమయం నడిపించడం వల్ల కాలిపోయే ప్రమాదం ఉందన్నారు. అత్యవసర సమయాల్లో పొలం పనులకు రైతులు, వ్యవసాయ కూలీలు,ప్రజలు శరీరానికి సరిపడా నీటిని తీసుకోవాలని సూచించారు.

## నూకల శ్రీ రంగారెడ్డికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ

- నూకల శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి నివాళి



మరిపెడ, మార్చి 15 (ప్రజాజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి కి పితృవియోగం కలిగింది.నూకల శ్రీ రంగారెడ్డి తండ్రి నూకల శ్రీనివాసరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని వారి స్వగృహంలో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ శనివారం హైదరాబాదులో శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూకల శ్రీ రంగారెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, జిల్లా మాజీ కో ఆప్షన్ ఆయుబ్ పాషా, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న,బీఆర్ఎస్ మండల నాయకులు గుగులోత్ రాంబాబు నాయక్,తేజావత్ రవీందర్ నాయక్ వున్నారు.


## కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తిదాం

- డాక్టర్ గుగులోతు రవి



మరిపెడ, మార్చి 15 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం జాతీయ కుష్ఠ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం ఈ నెల మార్చి 16 వ తారీకు నుండి మార్చి 31 వరకు ప్రతి ఆశ మరియు ఎన్ఎంఎంఎస్ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రతి రోజు రెండు వరాలు లెప్రసీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని డాక్టర్ రవి ఆశాలకు, ఏఎన్ఎంఎస్ శిక్షణ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి.కుష్ఠ వ్యాధి ముఖ్యంగా చర్మానికి,నరాలకు సోకుతుంది.కుష్ఠ వ్యాధి మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయి. మచ్చలపై స్పర్శ ఉండదు. నొప్పి ఉండదు. దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావచ్చును. కుష్ఠ వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావటానికి సగటున 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు పడుతుంది.కుష్ఠ వ్యాధి ఎవరికైనా రావచ్చును.దీనికి వయస్సు లింగ బేధం లేదు.కుష్ఠ వ్యాధి వంశ పారంపర్యం కాదు,శాపం -పాపం అంతకన్నా కాదు.కుష్ఠ వ్యాధి యం.డి.టి.(బహుళ ఔషధ చికిత్స)తొ 6 నెలల నుండి 12 నెలల్లో పూర్తిగా నయం అవుతుందని వివరించడం జరిగింది. ప్రారంభదశలో గుర్తించి యం డి టి చికిత్స ఇచ్చినచో కుష్ఠ వ్యాధి అంగవైకల్యానికి దారితీయదు.కుష్ఠ వ్యాధి చికిత్స అన్ని ఆరోగ్య కేంద్రములలో ఉచితముగా లభించును. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, లక్ష్మికుమారి, పద్మ, పల్లె దవాఖాన సిబ్బంది, ఎన్ఎంఎంఎస్, ఆశాలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో, మార్చి 15 (ప్రజాజ్యోతి): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏఐఎంఐఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సభను కచ్చితంగా అడ్డుకుంటాం

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య





స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 15 ప్రజాజ్యోతి : రేవంత్ రెడ్డి చెప్పినట్టు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టండి అన్నావు. రేపు కడియం శ్రీహరి పై మొదటి రాయి నువ్వు వేస్తే మిగతా రాయిలు వేయడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని రాజయ్య ఘాటు వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గం లో శనివారం ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు అలవి గాని హామీలు ఇచ్చి అధికారమెక్కిన కాంగ్రెస్ను ప్రశ్నిస్తున్న టిఆర్ఎస్ పార్టీకి సమాధానం చెప్పలేక ఆఖరికి అసెంబ్లీలో కూడా ప్రశ్నించే గొంతులు ఉండొద్దనే ఉద్దేశంతో గవర్నర్ ప్రసంగంపై ప్రసంగిస్తున్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

గవర్నర్ ప్రసంగంపై ప్రసంగిస్తున్న జగదీశ్ రెడ్డి కేవలం 6 నిమిషాలు మాత్రమే అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని, ఈ ఆరు నిమిషాలు కేవలం రైతుల గురించి రైతు సమస్యల గురించి మాత్రమే ప్రస్తావించారు. అయినా కూడా ఆ ప్రశ్నలకు జవాబు లేక అక్రమంగా జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసి ప్రశ్నించే గొంతులను నొక్కాలను ఉద్దేశంతోనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు ప్రస్థావించారు. భారత దేశంలో అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రి ఎవరంటే రేవంత్ రెడ్డి మాత్రమే అలవి గాని హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ఈరోజు సిగ్గు శరం లేకుండా ఘనపూర్ వస్తుండు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలగొడతా అన్నది కడియం శ్రీహరి. రేవంత్ రెడ్డి ఏమన్నారంటే ఎవరైతే పార్టీకి రాజీనామా చేయకుండా పార్టీ ఫిరాయిస్తారో వాళ్లను రాళ్లతో కొట్టి చంపండి అని అన్నారు. ఆ కార్యక్రమానికి నేనే ముందుంటా అని కూడా అన్నారు. ఇప్పుడు మరి అదే పార్టీ మారిన కడియం శ్రీహరితో సభ పెట్టడానికి వస్తున్న రేవంత్ రెడ్డి ముందు నువ్వు అన్నట్టు కడియం శ్రీహరికి శీల పరీక్ష చేసి, మొదట రాయి నువ్వు వేస్తే, మిగతా రాయిలన్నీ వేయడానికి మా బిఆర్ఎస్ శ్రేణులంతా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి తూతూ మంత్రంగా ఎస్టిమేషన్ కాపీలు, శంకుస్థాపనలు చేసి పోదామని అనుకుంటున్నారు. చేతిలో చిల్లి గవ్వలేదు. కనీసం ఎంప్లాయిస్‌కి పెన్షన్ ఇచ్చే పరిస్థితి లేదు, గ్రామాలలో ఉన్న గ్రామ సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ ఒక్క పని కూడా ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదు ఒక్క పని కూడా జరగలేదని రాజయ్య దుయ్య బెట్టారు. ఒక్క పైసా బిల్లు ఇవ్వలేదు. ఈ రోజు స్పీకర్ ప్రసాద్ కి విజ్ఞప్తి చేస్తున్నాం. మీరు ఒక రాజ్యాంగ పరిధిలో ఉన్న స్పీకర్ పాత్రలో ఉన్నారు పది నెలలు గడిచిన కూడా మీరు పార్టీ ఫిరాయింపులపై ఎటువంటి నిర్ణయము తీసుకోలేదు. రాజ్యాంగ పరిధిలో పనిచేస్తానని మాట ఇచ్చిన మీరు ఇన్ని రోజులు గడచిన ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణం. సుప్రీంకోర్టు ఇపటికే స్పీకర్ కి మరియు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. వాళ్ళు 22వ తారీకు వరకు వాళ్ళ సమాధానం చెప్పాలి మరి ముఖ్యంగా ఈ పదిమంది ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారనేది సుప్రీంకోర్టుకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కడియం శ్రీహరి నువ్వు కాంగ్రెస్ పార్టీలో ఉన్నావా బీఆర్ఎస్ పార్టీలో ఉన్నావా అని సమాధానం చెప్పి ఆ తర్వాత రేవంత్ రెడ్డి సభకు వెళ్ళు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా వాళ్ళ చెమటోడ్చి కష్టపడి నిన్ను గెలిపిస్తే నీ బిడ్డ స్వార్థం కోసం పార్టీ మారి మోసం చేసిన చరిత్ర నీది. కడియం శ్రీహరి నీకు కచ్చితంగా స్టేషన్ ఘనపూర్ లోనే రాజకీయ సమాధి కట్టి తీరుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం- ఎమ్మెల్యే కడియం

- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే నా లక్ష్యం – సంవత్సర కాలంలోనే 800 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు
- రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదు.
- 50వేల మందితో భారీ బహిరంగ సభ.







స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 15 ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో నేడు 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 12:00 గంటలకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా 50 వేల మందితో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు, ఈ సభను నియోజకవర్గ ప్రజలు, మహిళలు, రైతులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయి అగ్రిమెంట్లు కూడా అయ్యాయని, శంకుస్థాపన చేసిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ప్రారంభం అయిన పనులను 18 నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల పైచిలుకు నిధులు కేటాయించారాని, ఇంత పెద్ద మొత్తంలో ఏ నియోజక వర్గానికి నిధులు మంజూరు కాలేదని ఇది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనమని తెలిపారు. 200 కోట్ల రూపాయలతో జాఫర్గడ్ మండలం కోనాయిచలం శివారులో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్. స్టేషన్ ఘనపూర్‌లో 46 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన. 148 కోట్ల స్టేషన్ ఘనపూర్ నుండి నవాబు పేట వరకు దేవాదుల కోట్లతో కెనాల్ సీసీ లైనింగ్ నిర్మాణం. 26 కోట్లతో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా 22 శాఖలకు సంబంధించిన కార్యాలయాలతో నిర్మించనున్న రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్. 50 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని అంతర్గత రోడ్ల నిర్మాణం. 30 కోట్లతో డిగ్రీ కళాశాల. 10 కోట్లతో కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు. ఆర్ అండ్ బి రోడ్ల వెడల్పు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 250 కోట్ల రూపాయలు. 35 కోట్లు ఇంటర్నల్ డ్రైనేజీ, మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు 100 కోట్లు. 15 కోట్లతో ఘనపూర్ నుండి తాటికొండ మీదుగా మల్లన్న గండి వరకూ పిఆర్ రోడ్ల నిర్మాణం. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికి భారీ జన సమీకరణతో కృతజ్ఞతలు తెలపనున్నట్లు వెల్లడించారు. కావున ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 800 వందల మంది పోలీస్ బందోబస్త్ తో భద్రతా ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని, సభకు తరలి వచ్చే వారికి అధికారులు వాటర్, మజ్జిగ, ఓఆర్ఎస్ పాకెట్లు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 18 నెలలు కాలంలోనే ఇన్ని అభివృద్ధి పూర్తి చేస్తామని కడియం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, రాజేష్ నాయక్, ఆన్నం బ్రహ్మారెడ్డి, రజాక్ యాదవ్, నాగరబోయిన శ్రీరాములు, పోశాల కృష్ణ, నీరటి ప్రభాకర్, దశరథ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళలను, కళాకారులను ప్రోత్సహించాలి

### చైతన్య కళాసమాఖ్య అధ్యక్షులు ఉమ



తొర్రూరు, మార్చి 15 ప్రజా జ్యోతి : చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుండి ఐదు రోజుల పాటు నిర్వహించిన13వ జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు ఫలితాలను శుక్రవారం రాత్రి జరిగిన ముగింపు సమావేశంలో ప్రకటించారు. ఈ సమావేశం లో సమాఖ్య అధ్యక్షులు మన్నూరు ఉమా మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా వివిధ సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్య కలిగించామని నాటిక పోటీలను దాతల సహకారంతో కళా పోషకుల ప్రోత్సాహంతో నిర్వహించడం జరుగుతుందని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. న్యాయనిర్ణేతలు శశిమోహన్ అమరేంద్ర లు పోటీల ఫలితాలను ప్రకటించారు. ఉత్తమ ప్రదర్శనగా అభినయ్ ఆర్ట్స్ గుంటూరు వారి ప్రదర్శించిన ఇంద్రప్రస్థం నాటిక గెలుపొందింది ద్వితీయ ప్రదర్శనగా గోదాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన మూల్యం నాటిక ద్వితీయ స్థానంలో నిలిచింది.ఇదే ప్రకారంగా ఉత్తమ దర్శకుడు చైతన్య కళాభారతి కరీంనగర్ ప్రదర్శించిన ఖరీదైన జైలు దర్శకుడు మంచాల రమేష్, ఉత్తమ రచయిత ఇంద్రప్రస్తం నాటిక రచయిత స్నిగ్ధ ఉత్తమ నటుడు ఆనంద్ పాత్రధారి వెంకట్, ఉత్తమ నటి మూల్యం నాటికలు జయతి పాత్రధారి జ్యోతి రాగ్ భీశెట్టి, ఉత్తమ ప్రతి నాయకుడు జనరల్ బోగీలు నాటికలో సీఐ పాత్రధారి గోపరాజు విజయ్ ఉత్తమ హాస్యనటి మా ఇంట్లో మహాభారతం నాటికలు అన్నపూర్ణ పాత్రధారి జ్యోతి రాణి, ఉత్తమ క్యారెక్టర్ నటి జనరల్ బోగీలు సురభి ప్రభావతి, ఉత్తమ క్యారెక్టర్ నటుడు ఇంద్ర ప్రస్తుతం నాటికలో సర్వేశ్వరరావు పాత్రధారి ఎన్ రవీందర్ రెడ్డి ఉత్తమ సహాయ నటి కిడ్నాప్ నాటికలు వసుంధర పాత్రధారి అమృత వర్షిణి ఉత్తమ సహాయం భాగి శివ శంకర శాస్త్రి ఉత్తమ బాల నటుడు నాటికలు ఉదయ్ పాత్రధారి చిరంజీవి లోకేష్, ఉత్తమ రంగాలంకరణ ఇంద్రప్రస్థం ఫణి భీమ్ ఉత్తమ అహర్యం మా ఇంట్లో మహాభారతం ఉత్తమ సంగీతం ఇంద్రప్రస్థ లీలామోహన్, జ్యూరీ అవార్డులు స్వేచ్ఛ నాటికలో సురభి లలిత,ఖరీదైన జైలు నాటికలో శోభారాణి కి శాలువాలు అందజేశారు. ఈ యొక్క బహుమతులను సభ్యులకు అందజేశారు. ఇక నాటిక పోటీలకు బహుమతి ప్రదాతలుగా నగదు, ఇతర ప్రోత్సకాలను అందించిన ప్రతి ఒక్కరికి అధ్యక్ష కార్యదర్శులు మన్నూరు ఉమా ,సుంకర నేని పినాకపాణి, తెలిపారు.ఈ కార్యక్రమంలో అతిథులు, సర్వి వెంకన్న పనస మధు, మంగళంపల్లి శ్రీనివాస్, ఉదయశ్రీ కళానికేతన్ కళాకారులు,సమాఖ్య కోశాధికారి గడల శ్రీనివాస్, బుదారపు శ్రీనివాస్, ఇమ్మడి రాంబాబు, ఎల్ వెంకట్ రెడ్డి గాంధ్ల వెంకన్న, రవి ఎం రమేష్, గట్టు నవీన్, జనార్ధన్ రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రేక్షక అవార్డుకు దంతాలపల్లి డీఆర్ డీప ఏపీఎం సంగ ఉపేందర్ ఎంపికయ్యారు.

## ముచ్చర్లలో కాంగ్రెస్ కార్యకర్త మృతి

- పరామర్శించిన నాయకులు



హసన్ పర్తి, మార్చి-15(ప్రజాజ్యోతి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సంద్ర సారయ్య అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అన్న గారైన కాంగ్రెస్ నాయకులు కేఆర్ కృష్ణమూర్తి నేడు వారి నివాసానికి వెళ్ళి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేఆర్ ప్రసన్న కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, కరుణాకర్, భరత్, జగన్, మొగిలి, రాజు శ్రవణ్, సంపత్, కన్నయ్య, జితేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు జాతరలో మెడికల్ క్యాంపు నిర్వహణ

### మెడికల్ ఆఫీసర్ రాంబాబు



భీమారం, మార్చి-15 (ప్రజాజ్యోతి): హసన్ పర్తి మండలం భీమారంలో జరుగుతున్న ఎర్రగట్టు జాతరలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ రోజు 30 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం యూపీఎస్సీ హసన్ పర్తి మెడికల్ ఆఫీసర్ రాంబాబు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని మరియు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి అని భక్తులను కోరారు. ఇందులో ఏ ఎన్ యం లు ప్రశాంతి,ఈశ్వరమ్మ,స్వరూప, హెల్త్ అసిస్టెంట్స్ సంతోష్ కుమార్, ఇంద్రారెడ్డి లు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధ బోధనను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈవో సునితా రాణి





భీముదేవరపల్లి మార్చ్ 15 ప్రజాజ్యోతి : కృత్రిమ మేధ (ఏఐ) బోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి మారెపల్లి సునితా రాణి తెలిపారు. శనివారం మండలంలోని ముల్కనూరు ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధా గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అభ్యాసనా సామర్థ్యాలు పెంచేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు స్వయంగా భాషా సామర్థ్యాలు సాధన చేసి ఆంగ్లభాషపై అలవోకగా పట్టు సాధిస్తారని పేర్కొన్నారు.తెలుగు భాష ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవడంలో కృత్రిమ మేధ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కృత్రిమ మేధ బోధనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పోలవేని రవి ప్రకాష్, పాఠశాల హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు కొమురయ్య, రాజ్య ప్రభ, శ్రీదేవి, రాధిక, రాజునాయక్, సీఆర్పీ హిమాసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్తారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



భీమదేవరపల్లి, మర్చి 15 ప్రజా జ్యోతి : మండలంలోని ముత్తారం గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, ఊరడి జేపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఊరడి యుగంధర్ రెడ్డి, దేవరాజు శంకర్, మ్యాక స్వామి, ఏనుగు సత్తిరెడ్డి, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్సిరాం 91వ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి మార్చ్ 15 ప్రజాజ్యోతి : తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కాన్సిరాం 91వ జయంతి వేడుకలు కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ దగ్గర ఘనంగా నిర్వహించారు. శనివారం కాన్సిరాం జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం మాట్లాడుతూ కాన్సిరా%ళి% సేవ లను అంబేద్కర్ బావజలను గుర్తు చేస్తూ ఆయన జీవిత చరిత్రను భారతదేశ దిశ దశ ప్రభావం పై వారు కొనియాడారు. మహనీయుల ఆశయాలపై కాన్సీరా%ళి% ఆశయాలను బీసీ .ఎస్సీ .ఎస్టీ. మైనార్టీల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్మకంటి దయాకర్, జిల్లా కన్వీనర్ నమిన్ల రవీందర్,జిల్లా నాయకులు పున్న సమ్మయ్య కొల్లూరు సుమంత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు



హసన్ పర్తి, మార్చి-15(ప్రజాజ్యోతి): హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించిన హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి. వెంకట్రాం నరసింహారెడ్డి మరియు వారితోపాటు %ఆజ్బుఐ% చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి,మాజీ వైస్ %ఖఆఆ% బండ రత్నాకర్ రెడ్డి, భీమారం కార్పొరేటర్ జక్కుల.శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు జోరుక. పూల, శ్రీరామ్, శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ సునీల్, రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ మండల మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ స్వాతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌరం చరణ్ తేజ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్



తుంగతుర్తి, మార్చి 15, (ప్రజా జ్యోతి): ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన విజయవంతంగా చేపట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈనెల 16న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామెల్ అధ్యక్షతన నిర్వహించ తలపెట్టిన కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్ పిలుపునిచ్చారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన పై నిర్లక్ష్యం చేయగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు రాగానే సాక్షాత్తు నిండు అసెంబ్లీలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా చట్టబద్ధ కల్పించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అన్నారు. గత ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని, ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. మందుల సామెల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సబ్బండ వర్గాలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రజా పాలనకు కృతజ్ఞతగా నిర్వహిస్తున్న సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాది గా తరలిరావాలని కోరారు.

# ' ఓపెన్ ' గా... గ్రూప్స్ లో సత్తా చాటిన పెండెం సందీప్

## గ్రూప్ -2లో 85,గ్రూప్ -3లో 50 వ ర్యాంక్

దామరచర్ల, మార్చి 15,( ప్రజాజ్యోతి ): కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా... చదువు మధ్యలోనే ఆపేసి కులవృత్తి అయిన గీత కార్మికుడిగా పని చేస్తూనే... చదువుపై మమకారం వీడక ఓపెన్ డిగ్రీ చదివిన పెండెం సందీప్ ఇటీవల విడుదలైన గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలలో మంచి ర్యాంకు సాధించి సత్తా చాటాడు...అందరికీ ఆదర్శంగా నిలిచాడు. దామరచర్ల మండలంలోని తాళ్ల వీరప్పగూడెం గ్రామానికి చెందిన పెండెం శీను, సాయమ్మ దంపతుల కుమారుడైన పెండెం సందీప్ పేదరికం కుటుంబ ఆర్థిక పరిస్థితుల రిత్యా చదువు మధ్యలోనే ఆపేశాడు. కుటుంబ పోషణ కోసం కులవృత్తిని కొనసాగిస్తూ గీత కార్మికుడిగా మారాడు.



అయినా చదువుపై మక్కువ ఉండటంతో ఓపెన్ డిగ్రీ ( సార్వత్రిక విద్య ) చేశాడు. కష్టపడి చదివి గ్రూప్ పరీక్షలు రాశాడు. ఇటీవల విడుదలైన ఫలితాలు గ్రూప్-2 లో 85 వ, ర్యాంకు ,గ్రూప్ -3 లో 50వ ర్యాంకు సాధించాడు. అతని ప్రతిభకు, పట్టుదలకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

# ఆస్తి పన్ను చెల్లించని వారికి అన్నీ కట్

## మొండి బకాయి దారుల ఆస్తులు జప్తు

## సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ హెచ్చరిక

మిర్యాలగూడ, మార్చి 14, ( ప్రజాజ్యోతి ): ఆస్తిపన్ను చెల్లించని వారి కి విద్యుత్, నీటిసరఫరా నిలిపి వేయడం తోపాటు చట్టపర మైన చర్యలు తీసుకుంటా మని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ హెచ్చరించారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మొండి బకాయి దారుల ఆస్తులు కూడ జప్తు చేస్తామని ఆయన అన్నారు. మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో సుమారు 100 మంది ఆస్తి పన్ను మొండి బకాయి దారులు రెడ్ జోన్ లో ఉన్నారని వారు తక్షణమే. చెల్లించకుంటే కఠిన చర్యలు జప్తులు, నల్లా కనెక్షన్ , విద్యుత్ సరఫరా కట్ తప్పదని ఆయన అన్నారు. ఎవరికీ ఎలాంటి మినహాయింపులు,సిఫార్సులు అంగీకరించకుండా పన్నుల వసూలు ప్రక్రియ నిరంతరంకొనసాగించాలని కమీషనర్ ను ఆదేశించా రు. ఎలాంటి కాలయాపన చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పరిస్థితిని అర్థం చేసుకొని పన్ను చెల్లింపులో ప్రజలు సహకరించాలని కోరారు.





# ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల మార్చి 15(ప్రజా జ్యోతి) చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన రూపని ఇద్దమ్మ సంతాప సభలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహా గౌడ్ అనంతరము నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారము ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చీమల వీరేశం యాదవ్, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, అరూరు నరసింహ, కాటం సత్తయ్య,అంశాల సత్తయ్య,అంతటి శోభా వెంకటేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ జర్నలిస్టుగా కోల నాగేశ్వరరావు

## - సుమన్ చేతుల మీదుగా ఉగాది ప్రతిభా పురస్కారం

హుజూర్ నగర్, మార్చి 15 (ప్రజా జ్యోతి): ఉగాది ప్రతిభా పురస్కారాలలో భాగంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సూర్య పేట జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావుకి జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ సినీ నటులు సుమన్, ప్రముఖ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ, తెలంగాణ బిసి కమిషన్ మాజీ చైర్మన్ ఒకలాభరణం కృష్ణమోహన్రావు చేతులు మీదుగా ప్రధానం చేశారు. గత రెండున్నర దశాబ్దాలుగా జర్నలిజంలో విశేష సేవలు అందించడంతోపాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఇతర కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిద్ధారెడ్డి, మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, దైవజ్ఞ శర్మ, ప్రముఖ సింగర్ లు ప్రణయ్ కుమార్, తార అకాడమీ సంస్థ చైర్మన్ సంకే రాజేష్, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# అసెంబ్లీ సమావేశాల ముగిసిన వెంటనే ఉద్యోగ నియామకాల తేదీ ఖరారు

## 'యాదాద్రి' నిర్వాసితులకు హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో కలిసిన నిర్వాసితులు

మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి ): రాష్ట్ర ప్రయోజనాల కోసం విలువైన తమ వ్యవసాయ భూములు ఇల్లు కోల్పోయిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఊరట లభించింది. ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే నియామకాల తేదీని ఖరారు చేస్తామంటూ శనివారం ఉ





ప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఏళ్ల తరబడి ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తూ, విసిగి వేసారిన దామరచర్ల మండలంలోని కపూర్ తండా, మోదుగులకుంట తండా గ్రామాలలోని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి బాధితులు తమ సమస్య పరిష్కరించాలంటూ స్థానిక అధికారులు మొదలు జిల్లా కలెక్టర్ జెన్కో సీఎండీలకు అనేకసార్లు మొరపెట్టుకు న్నప్పటికీ వారి సమస్య ఒక కొలిక్కి రాకపోవడంతో దాదాపు ఏడేళ్లుగా ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో వారి సమస్యల పై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) శనివారం వారిని హైదరాబాద్ తీసుకువెళ్లారు. నేరుగా ఉప ముఖ్యమంత్రి కి తమ సమస్యను విన్నవించుకు న్నారు. ఈ సందర్భంగా స్పందించిన ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఉద్యోగ నియామకాలకు తేదీని ఖరారు చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడినుండి జెన్కో కార్యాలయానికి వెళ్లి సమస్యను సీఎండీ కి కూడా వివరించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ని అనుసరించి ప్రతి ఒక్క బాధితుడికి ఉద్యోగ నియామక పత్రం అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో బాధితులు ఎమ్మెల్యే చొరవకు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్య పరిష్కారం అవుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# నేటి కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్

తుంగతుర్తి, మార్చి 15, (ప్రజా జ్యోతి): ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన విజయవంతంగా చేపట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈనెల 16న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామెల్ అధ్యక్షతన నిర్వహించ తలపెట్టిన కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్ పిలుపునిచ్చారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన పై నిర్లక్ష్యం చేయగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు రాగానే సాక్షాత్తు నిండు అసెంబ్లీలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా చట్టబద్ధ కల్పించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అన్నారు. గత ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని, ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. మందుల సామెల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సబ్బండ వర్గాలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రజా పాలనకు కృతజ్ఞతగా నిర్వహిస్తున్న సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాది గా తరలిరావాలని కోరారు.





# బీసీ జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్లో బీసీలకు నిధులు పెంచాలి

## బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ డిమాండ్

నల్గొండ మార్చి 15(ప్రజాజ్యోతి ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోని బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని, బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20000 కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలోకి రాకముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు స్పష్టంగా ప్రకటించిందని, ఈ నెల 19వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో



ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉండాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతుందని మొదటి బడ్జెట్లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో 9200 కోట్లు మాత్రమే కేటాయించిందని 60 శాతం ఉన్న బీసీలకు మూడు శాతం నిధులు కేటాయించిందని ఇందులో కూడా రెండు శాతమే నిధులు ఖర్చు చేసింది ఆయన తెలిపారు.

గత బడ్జెట్ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణాంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించారని ప్రస్తుతం బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56% ఉన్నారని అధికారికంగా తేల్చిన సందర్భంగా బీసీల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ కులగణన అనంతరం ఈమధ్య నియమించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో ఏవిధంగానైతే జనాభా ప్రకారం సామాజిక న్యాయం పాటించి బీసీ ఎస్సీ ఎస్టీలకు అవకాశం కల్పించారో బడ్జెట్లో కూడా జనాభా దామషా ప్రకారం నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే కూడా ఇదే విషయం అనేక సభలలో పదేపదే చెప్తున్నందున వారి మాటను గౌరవించి బీసీల అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కట్టెకోలు దీపెందర్ కోరారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, జక్కలి సాయిరాం, కంబాలపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తోలు ఉత్పత్తిదారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## ప్రతి కుటుంబానికి రూ. ఐదు లక్షలు నిధులు కేటాయించి ఆదుకోవాలి

## ఈ నెల 28న ఛలో కలెక్టరేట్ కార్యక్రమం

## పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్

నాంపల్లి, మార్చి,15(ప్రజా జ్యోతి): మండలంలోని చిట్టెంపాడ్ గ్రామంలో నిరుపేదలుగా ఉన్న దళితులు గత 40 ఏళ్లుగా తోలు ఊనకం ఉత్పత్తి మీదనే ఆధారపడిన 40 కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం చిట్టెంపహాడ్ లో సిపిఎం మండల కమిటీ పోరు బాటలో భాగంగా తోలు ఊనకం దారుల కుటుంబాలను కలిసి పరిశీలించడం జరిగింది. ఎంతో శ్రమ టోర్చి తోలును సేకరించిన ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడి సరుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తంగేడి చెక్క కొరత తీవ్రంగా ఉందని కనీసం నీటి వసతి లేదని సొంత భవనం కూడా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడారు. తంగేడు చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ దళితుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమలకు ప్రత్యేక భవనము నిర్మించినప్పటికీ శిథిలావస్థకు చేరిందని ప్రభుత్వము నిధులు కేటాయించి 20 లక్షలతో భవనం నిర్మాణం చేయించాలని కోరారు. తోలు ఉత్పత్తి కొనసాగించుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేకంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. తోలు ఉత్పత్తి చేసిన తర్వాత మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈనెల 24, 25 నాంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని అదే విధంగా ఈనెల 28న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో



సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, రాఘవాచారి పెరుమాండ్ల కృష్ణ, బుషిపాక సాయిలు, బుషిపాక ముత్తయ్య, బుషిపాక ప్రసాద్ బుషిపాక శ్రీను, రాములు, యాదయ్య , లక్ష్మయ్య, బజారు, పెద్దయ్య , నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

## పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు.

పెన్ పహాడ్ మార్చి 15 (ప్రజా జ్యోతి): గత రెండు రోజుల క్రితం అసెంబ్లీ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు ఇవ్వనందుకు, కాళేశ్వరం ఎస్ ఆర్ ఎస్ పి ద్వార పంటలకు నీళ్లు ఇవ్వకపోవడంతో రైతుల పోలాలు ఎండిపోయి రైతులకు తీవ్ర అన్యాయం జరిగి నష్టం వాటిల్లిందని రైతుల పక్షాన అసెంబ్లీలో మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల తప్పిదలను ఎండగడుతుంటే సహించలేని పాలకవర్గం,వాళ్ళ బండారం బయటపడతదని భయపడి అసెంబ్లీ సమావేశాల నుండి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డిని%తీ% సస్పెండ్ చేశారు. దీనికి నిరసనగా ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిరసన వ్యక్తం చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రైతులు సైతం భారీ ఎత్తున పాల్గొని దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో



గ్రామపంచా%స%యతీ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్, వెన్న సీతారాం రెడ్డి అధ్యక్షతన ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రివర్యులు సూర్యాపేట స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రతి పల్లె ప్రతి తండా తిరుగుకుంటూ, ఎకరాకు తక్కువలో తక్కువ 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులను పరామర్శించి కంటతడి పెట్టారన్నారు. ఇదే బాధను శాసన సభ్యుడిగా ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో ప్రజల కష్టాలను రైతుల బాధలను, వెల్లవిస్తుంటే కనీసం ఐదునిమిషాలు మాట్లాడకుండానే, కాంగ్రెస్ శాసనసభ్యులు మంత్రులు, ప్రజలకు నెరవేర్చని ఆరు గ్యారంటీలు 420 నాలుగు వందల ఇరవై హామీలు బయట పెడతారని భయముతో మాజీమంత్రి జగదీష్ రెడ్డి ని ప్రతిపక్ష వాదన లేకుండా చేయడం కోసం సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, మండల నాయకులు కీర్తి యలమంచయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కొండమీది వెంకన్న, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సొంటి శ్రీను, దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, కొండమీది ఎమ్మెల్యే వెంకన్న, బొల్లం నాగరాజు, ఎర్రమళ్ళ వెంకన్న, మునగలేటి వెంకటేష్, కీర్తి శ్రీను, గుడుపూరి సత్యనారాయణ, కొండమీది వెంకన్న, కొండమీది సుధాకర్, గ్రామ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్

## జగదీశ్ రెడ్డి అసెంబ్లీ సస్పెన్షన్ ఎత్తేయాలి

## సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు

## సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్

సంస్థాన్ నారాయణపురం, మార్చి 15, (ప్రజాజ్యోతి) : మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ను ఎత్తివేయాలని సర్పంచ్ల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సుర్వి



యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తే ప్రభుత్వం తట్టుకోలేక అసెంబ్లీ నుంచి సెషన్ మొత్తం సస్పెన్షన్ చేశారని విమర్శించారు. ప్రజా సమస్యలను చర్చించే ఓపిక ప్రభుత్వానికి లేదని, అందుకే నిలదీసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేను అసెంబ్లీలో మాట్లాడకుండా గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. రైతు సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించాకే జగదీశ్ రెడ్డి అసెంబ్లీలో నిలదీస్తున్నాడని భయపడి సస్పెన్షన్ చేశారని, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ సభలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరయిందని చెప్పి ఇప్పుడు నీకు ఇల్లు లేదని కోతులాపురం గ్రామానికి చెందిన నోముల శివానికి అధికారులు చెప్పడాన్ని నిలదీశారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, డిసిసిబి మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు శివరాత్రి విద్యాసాగర్, జక్కిడి ధన్వంత రెడ్డి, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేష్, మాజీ సర్పంచులు మైలా యాదవ రెడ్డి, కట్టెల బిక్షపతి, మన్నె చిత్రసేనారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు జెక్కిడి యాది రెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, తిరుమలేష్, వీరమల్ల జంగయ్య, గంగాదేవి సత్తయ్య, బాకారం వెంకటేశం, ఎర్రోళ్ల యాదయ్య, వడ్డేపల్లి గాలయ్య రాసాల వెంకటేష్, ఉప్పల శ్రీనివాస్, రాచకొండ గిరి, బోయ శ్రీరాములు, పగిళ్ల శ్రీకాంత్, గుమ్మాల ప్రవీణ్, నోముల సుకుమార్, చిలువేరు శంకర్, సిరిపంగి గాలయ్య, మహేందర్, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ



**రెంజల్, మార్చి 15(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఇటీవల పునర్మిస్తున్న రామాలయానికి భారీ విరాళాలు వెల్లు వెత్తాయి. ఈ సందర్భంగా రామాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో ఇటీవల పూన నిర్మిస్తున్న రామాలయానికి ఆయా గ్రామాల నుండి దాతలు విరాళాలు సమర్పించారు. ఇందులో భాగంగా పెగడపల్లి గ్రామస్తులు పోతిరెడ్డి 10000 రూపాయలు,వేణు 5000రూపాయలు, రాజిరెడ్డి 10100రూపాయలు, మద్ది సుదర్శన్ 10000 రూపాయలు, చిన్న రాజిరెడ్డి 5000రూపాయలు, గుండారం శంకర్ 11100రూపాయలు, లక్ష్మణ్ 5500రూపాయలు, మోహన్ 5000రూపాయలు, తిరుపతి రెడ్డి 25000 భూలక్ష్మి క్యాంపు, వెంకట్ రెడ్డి 5000రూపాయలు కొత్వాల్ సాయిలు 10100 రూపాయలు సాటాపూర్, గోసం సాయిలు 15500రూపాయలు సాటాపూర్, సురేందర్ గౌడ్, 5100 బాగేపల్లి, ఆకుల దేవిదాస్ 11000 కళ్యాపూర్, కృష్ణ రెడ్డి 5100రూపాయలు ఇచ్చారు. దాతలందరికి సాటాపూర్ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు నితిన్, గంగారాం, కుర్మా సాయిలు, ప్రేమ్ కుమార్, కొత్వాల్ సాయిలు, బొడ్డోల సాయిలు, గోసం సాయిలు,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్





**బీర్కూర్(ప్రజా జ్యోతి)15** కోటగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ ,కబడ్డీ ,బ్యాడ్మింటన్, పరుగు పందాల పోటీలను నిర్వహించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణిస్తూ ఉంటే మనసు ప్రశాంతంగా ఉండి శరీరం ఫిట్ గా ఉంటూ ఉన్నత విద్య వైపు అడుగులు వేసి విజయాలను సొంతం చేసుకుంటారని అన్నారు .ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం గ్రామీణ స్థాయి యువతలో ఉన్నటువంటి క్రీడా నైపుణ్యతను వెలికితీయడానికి ఈ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, గ్రామీణ స్థాయిలో ఇలాంటి స్పోర్ట్స్ మీట్ వల్ల ఉత్తమ క్రీడాకారులు బయటకు వచ్చి దేశం కోసం ఎన్నో విజయాలను అందుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ గంగారాం, రమేష్ నాయుడు, సునిల్ రాథోడ్, రజని, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధ ఆధారిత ఎఫ్ ఎల్ ఎన్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన తల్లిదండ్రులకు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ విద్యార్థులకు సులభంగా మౌలిక భాషా గణిత సామర్థ్యాలను సాధించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు తమకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టరు కిరణ్మయి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారులు తిరుపతి రెడ్డి, అమర్ సింగ్, ప్రధానోపాధ్యాయులు రామచందర్, కాల్ సింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కులాన్ని నిర్మూలిద్దాం.. బహుజన సమాజాన్ని నిర్మిద్దాం..

– కాన్షిరాం ఆశయాలను కొనసాగిద్దాం

– అంబేద్కర్ సంఘం నాయకులు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** కులాన్ని నిర్మూలిద్దాం - బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిన గోప్ప వ్యక్తి కాన్షిరాం అని అంబేద్కర్ సంఘం నాయకులు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్ అన్నారు. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలోని అంబేద్కర్ సంఘంలో అంబేద్కర్ యువజన సంఘం శేరి తుజాల్ పూర్ గ్రామ అధ్యక్షుడు కిరణ్ ఆద్వర్యంలో కాన్షిరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లని అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులను విముక్తి చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేస్తే, ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని మరణించే వరకు అందుకోసం పోరాడిన గొప్ప యోధుడు కాన్షీరామ్ అన్నారు. పీడిత జనులను పాలకులుగా చూడాలనుకున్న అంబేద్కర్ కలలను నిజం చేసిన వ్యక్తి కాన్షీరామ్ అన్నారు. బహుజనుల కోసం ఉద్యమించిన గొప్ప వ్యక్తి కాన్షిరాం అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు నరేష్,రమేష్,ప్రేమ్ కుమార్, సూర్యం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా రక్తదాతల సేవా సమితి

– జిల్లా రక్తదాతల సేవాసమితి

నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్

– గర్భిణీకి రక్తదానం చేసిన గోపు వేణు




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అఖిల అనే గర్భిణీకి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై బి నెగటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన క్యాసంపల్లి గ్రామానికి చెందిన గోపు వేణు సహకారంతో వారికీ కావాల్సిన బీ నెగెటివ్ రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ మరియు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్పీని అభినందించిన లంబాడ హక్కుల పోరాట సమితి

– జిల్లా అధ్యక్షుడు గణేష్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** కామారెడ్డి జిల్లా బదిలి పై కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కు లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నునావత్ గణేష్ నాయక్ పూల మొక్కను శనివారం అందజేశారు. జిల్లాలో ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ చౌహాన్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్,మాచా రెడ్డి మండల అధ్యక్షులు శంకర్ నాయక్, బద్రి నాయక్, గోండు జిల్లా అధ్యక్షులు రామ కృష్ణ,తిరుపతి నాయక్, ఓంకార్ నాయక్ తదితరులు ఎస్పీ ని కలిసి సన్మానించారు.

# గ్రూప్ 1లో ఉత్తమ మార్కులు సాధించిన ఉపాధ్యాయుడుకి ఘనంగా సన్మానం



**రెంజల్, మార్చి 15(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నటువంటి వినోద్ కుమార్ గ్రూప్ 1 ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించడంతో ఆయనను మండల ఎంఈఓ ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్కన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూనే గ్రూప్ వన్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించడం అనేది చాలా గొప్ప విషయం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మాజీ జిల్లా అధ్యక్షుడు శంకర్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్, ఈశ్వర్, కరీం, శ్రీనివాస్,స్వప్న, రాజేంద్ర ప్రసాద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుంది

– సాయుధ దళ పోలీస్ సిబ్బందితో

నిర్వహించిన దర్బార్ కార్యక్రమంలో వెల్లడించిన జిల్లా ఎస్పీ






**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** కామారెడ్డి జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, ఎంటి సెక్షన్ , ఎస్కార్ట్ , పోలీస్, బీడీ టీమ్స్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది, అధికారులతో జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం లో దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి , పోలీస్ స్పెషల్ పార్టీ, ఎం టి సెక్షన్ , ఎస్కార్ట్ , పోలీస్, బీడీ టీమ్స్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలను, వినతులను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతులను, సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా కృషిచేస్తాను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో సాయుధ దళ పోలీస్ పాత్ర కీలకం అని, జిల్లా లో సాయుధ దళ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడం తో పాటు ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సంక్షేమం పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజు వ్యాయామం, యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. నిరంతరం విధులలో ఉండే సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. సిబ్బందికి విధులలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకొని వారిపై ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా అధికారులకు ఎస్పి పలు ఆదేశాలు జారీ చేశారు. చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి ప్రజలలో పోలీస్ శాఖ కు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా కృషి చెయ్యాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్, లోన్ ఆప్స్ జోలికి వెళ్లకూడదని, గుర్తు తెలియని మొబైల్ నెంబర్ నుండి ఓటిపి గాని, కాల్స్ వస్తే ఓటిపి వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని సిబ్బందికి తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు అన్నిరకాలుగా అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె. నరసింహ రెడ్డి , సాయుధ దళ డి.ఎస్పి యాకూబ్ రెడ్డి, ఆర్ఐ సంతోష్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, సాయుధ దళ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్ )24 చెక్కుల పంపిణీ

– అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ అండ

– ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** కామారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయం లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ )24 చెక్కులను దాదాపు 20 లక్షల రూపాయలు లబ్దిదారులకు శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 24 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం అన్నారు. రుణమాఫీ చేసి చూపించాం, రైతు భరోసా అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రంథాలయం మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్, పండ్ల రాజు, పంపరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుండీల లెక్కింపు



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 15.** మాచారెడ్డి మండల కేంద్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు శనివారం విజయ రామారావు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో 8 హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అందులో నోట్లు 188505/- మరియు కాయిన్స్ 24299/- కలిపి మొత్తం రూపాయలు 212281/- రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీధర్ రావు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఈఓ శ్రీధర్ రావు ఆలయ అర్చకులు సిబ్బంది మరియు అక్కాపూర్ గ్రామానికి చెందిన సేవా సమితి మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 25, 26, 27 తేదీలలో

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలు

– నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలి

– తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర్ భూమన్న



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలు ఈ నెల 25, 26, 27 తేదీలలో బిఎల్ఎన్ గార్డెన్ మాధవ నగర్ నిజాంబాద్ లో నిర్వహిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర్ భూమన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రైతు సంఘం అనుబంధ సంఘం అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11 లక్నోలో స్థాపించబడిందని, జీసస్ స్వసంత్రం సాధనకు బ్రిటీష్ సామ్రాజవాదుల సృష్టించబడిన జమిందార్ విధానాన్ని రద్దు చేయాలని, దున్నేవారికి భూమి ఇవ్వాలని, రైతు రుణాలను రద్దు చేయాలని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. భూమికోసం భుక్తి కోసం విట్టి చాకిరి విముక్తి కోసం, భూ సామ్రాజ వ్యవస్థ రద్దుకై జమీందారుల విధానాన్ని నిజం నిరంకుషా పాలనను తుది ముట్టించడానికి జరిగిన విరోచిత రైతాంగ సాయుధ పోరాటంలో ముందు వరుసలో వేయించిన వీరులు రావి నారాయణరెడ్డి, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి,రైతుల సమస్యలపై పరిష్కారానికి నాటి నుండి నేటి వరకు నిరంతరంగా పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర సంఘం వారి స్పూర్తితో నిజాంబాద్ పట్టణంలో రాష్ట్ర మూడోమాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డాక్టర్ స్వాములత కమిటీ సూచనల మేరకు పంటలకు అయ్యే ఖర్చు అదనంగా జోడించి 50 శాతం మద్దతు ధర నిర్ణయించాలని, రైతులకు రుణమాఫీ చేయాలని, రైతు వ్యతిరేక 3 కేంద్ర వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని సుదీర్ఘంగా 16 నెలల పాటు నిరంతరం ఢిల్లీలో సరిహద్దుల్లో మూసివేసి చలిలో ఎండలో సాగించిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వము మూడు చట్టాలను రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ ఘనవిజయం మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయిస్తామని ప్రధానమంత్రి రాతపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగిందనీ, ఇప్పటికీ మూడు సంవత్సరాల అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేని కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర గ్యారెంటీ చట్టము చట్టం చేయాలని ఉద్యమాలను రైతులు నిరంతరం కొనసాగిస్తారని ఆయన అన్నారు. రైతులు చేస్తున్న డిమాండ్ల పట్ల నేటికీ కేంద్ర ప్రభుత్వము ఇటీవల కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఒప్పంద పత్రము దీని ప్రకారము ప్రస్తుతం ఉన్న ప్రభుత్వము మార్కెట్ యార్డ్ స్థానంలో ప్రైవేటు మార్కెట్లు ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇది రైతు వ్యతిరేక చర్య విధానాన్ని విరమించుకోవాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడానికి రైతులకు, ప్రజలకు వ్యతిరేకమైన కొత్త వ్యవసాయ ముసాయిదా రద్దు చేయాలని, పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని రుణమాఫీ, పంట బీమా, రైతు భరోసా పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే కౌలు రైతులకు గుర్తించి రుణా అర్హత కార్డ్ ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం నిజాంబాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అడ్డంకి రాజేశ్వర్, సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి,ఎల్ , దశరథ్, కామారెడ్డి తెలంగాణ రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం దేవయ్య, మల్లేష్, నరసయ్య, బాలరాజు, ఈశ్వర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** కామారెడ్డిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన శనివారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బట్ట వెంకట్ రాములు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే వరకు గ్రూప్ వన్ గ్రూప్ టూ ఉద్యోగాలు వేయరాదని చట్టబద్ధత కల్పించిన తర్వాత నోటిఫికేషన్ ఇవ్వాలని మాట్లాడారు మేమంతా మాకు వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేయకుండా మీరు అసెంబ్లీలో మాట ఇచ్చిన మాట నిలుపుకోవాలని కామారెడ్డి జిల్లా తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సుత్తి గారి లక్ష్మి రామారెడ్డి మండల అధ్యక్షుడు రాజ నరసయ్య రామారెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు లావణ్య లింగంపేట మండలం నాయకులు భూపతి లెగ్గిర రాజు గణేష్ శైలాష్ పురుషోత్తం దర్శన్ దుబ్బాక లింబాద్రి విజయ్ నవీన్ గణేష్ భూమయ్య బుచ్చయ్య నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి



**ఎల్లారెడ్డి మార్చి -15(ప్రజా జ్యోతి )** అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎల్లారెడ్డి పట్టణంలో చోటు చేసు కుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన సీత్తరి బాలకృష్ణ 28 అనే వృత్తి రీత్యా స్క్రాఫ్ వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి నాలుగు పిల్లలు ఉన్నారు. అప్పులు అధికం అవడంతో మనస్థాపం చెంది శనివారం రామలింగం బావి ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై మహేష్ తెలిపారు.

# జగదీష్ రెడ్డి రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :
రైతులు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన పంటలు కళ్ళముందే ఎండిపోతున్న బాధలను ప్రత్యక్షంగా చూసిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడబోతుంటే నోరునొక్కినట్లు చేసి ఆయనను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో శనివారం రైతుబంధు సమితి జిల్లా కార్యదర్శి దొమ్మాట మహిపాల్ రెడ్డి తో



కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి రైతుల సమస్యలను సభా దృష్టికి తీసుకురావాలని ప్రయత్నం చేయగా కావాలనే ఆయనను సస్పెండ్ చేశారని, కాంగ్రెస్ పార్టీ కక్ష పూరిత ధోరణి ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు. శాసన సభలో ఏక పక్ష నిర్ణయాలు తీసుకోని చేసిన సస్పెన్షన్ ను ఖండిస్తూ వెంటనే సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రజల పక్షాన మాట్లాడుతున్న ఎమ్మెల్యేల గొంతు నొక్కకుండా ప్రజా సమస్యలు వినాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దోమల దుర్గప్రసాద్, కొండపాక పిఏసిఎస్ డైరెక్టర్ కశరబోయిన కృష్ణ మూర్తి, తిమ్మారెడ్డిపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశి రెడ్డి మహిపాల్ రెడ్డి, పసుల కుమార్, ముద్దాపురం బిక్షపతి, చెన్న రమేష్, బుద్ధి ప్రశాంత్, ముడిగ రాజు, లింగంపల్లి కిషన్ పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు తమ పిల్లల బాగోగుల గురించి శ్రద్ధ వహించాలి

### – జిల్లా విద్యాధికారి శ్రీ శ్రీనివాసరెడ్డి

జగదేవపూర్:మార్చి15(ప్రజాజ్యోతి)
పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతతో వ్యవహరిస్తే మంచి పౌరులుగా తయారవుతారని సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీ ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని



వట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల చదువు గురించి ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించి బోధన చేస్తున్నారని, ఇంటివద్ద పిల్లలను ఇతర వ్యాపకాల నుంచి దూరంగా ఉంచాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తే భవిష్యత్తులో వారు మంచి పౌరులుగా తయారవుతారన్నారు. అంతే కాకుండా బాధ్యత గుర్తెరిగి తామేంచుకున్న రంగంలో బాగా రాణిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం మాధవరెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనకయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజ ఏఏపిసి అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ ను పరమర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

రాయపోల్ మార్చి 15 ప్రజాజ్యోతి:
ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని



దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం ఆస్పత్రికి వెళ్లి సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని అన్నారు . కార్యకర్తల కష్టసుఖాలను పాలుపంచుకొని వారి సమస్యలను తీర్చే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా కార్యకర్త ఆపదలో ఉంటే ఆదుకుంటామని ఆయన భరోసా కల్పించారు. ఏ పార్టీలో లేని విధంగా బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కార్యకర్తలకు భీమ వసతి కల్పించిన ఘనత కేవలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందన్నారు. ఆసుపత్రులలో చికిత్సలు చేసుకున్న తర్వాత వెంటనే బిల్లులు ఇప్పించే విధంగా సీఎంఆర్ పథకం ఎంతో మేలు చేస్తుందని ఈ అవకాశాన్ని కార్యకర్తలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాయపోల్. దౌల్తాబాద్ ఉమ్మడి మండల బిఆర్ఎస్ కార్యకర్త కర్నాల సత్యనారాయణ అనారోగ్యానికి గురితోవడం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. ఆయన వెంటనే ఆరోగ్యంగా కోలుకొని తిరిగి రాజకీయాల్లోకి రావాలని భరోసా కల్పించారు.

## దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా బండారు రాజు నియామకం

రాయపోల్ మార్చి 15 ప్రజా జ్యోతి.
దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా బండారు రాజును నియమించారు. ఈ మేరకు శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన దళిత జర్నలిస్టు ఫారం రాష్ట్ర వంవశీన బ,ల సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడరు మునగారి కృష్ణ, చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు



తెలిపారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు బండారు రాజు మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తనవంతుగా కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయనను జర్నలిస్టు ఫోరం సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శివకుమార్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పుట్ట రాజు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మన్నె గణేష్, గౌరవ అధ్యక్షులు బాబు, శ్రీకాంత్, మహారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు ఓటు శక్తితో రాజ్యాధికార మార్గాన్ని చూపిన మహనీయుడు కాన్షిరామ్: న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్

కోహెడ, మార్చి 15(ప్రజా జ్యోతి):
కోహెడ మండలం చేంచల్ చెరువుపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బహుజనుల హక్కుల కోసం అమరుడైన మాన్యశ్రీ కాన్షిరామ్ 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ, బహుజనులకు ఓటు శక్తి ద్వారా తమ రాజ్యాధికారాన్ని సాధించుకునే మార్గాన్ని చూపిన మహనీయుడు కాన్షిరామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బహుజనులు రాజకీయ చైతన్యం పెంచుకొని ఓటు శక్తిని సద్వినియోగం చేసుకుంటే, అసాధ్యాన్ని సుసాధ్యం చేసుకోవచ్చని, రాజ్యాధికారాన్ని సాధించవచ్చని స్పష్టం చేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని బహుజనులంతా రాజ్యాధికార వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. జయంతి సందర్భంగా కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కాన్షిరామ్ చూపిన మార్గంలో బహుజనులు ముందుకు సాగాలని, సమాజంలో సమానత్వం, న్యాయం కలుగజేయడానికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు, పాల్గొన్న గ్రామస్థులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు జేరిపోతుల పోచయ్య, జేరిపోతుల వెంకటేష్, జేరిపోతుల అరుణ్, చెప్పాల రవీందర్,



గుండెలి లక్ష్మణ్, గుండెలు రవీందర్, జేరిపోతుల రమేష్, జేరిపోతుల సంపత్, జేరిపోతుల తిరుపతి, జేరిపోతుల ఆంజనేయులు, జేరిపోతుల వెంకటయ్య, కర్రావుల ప్రేమాకర్, జేరిపోతుల బాబు, గుండెలి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

### – మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి

రాయపోల్ మార్చ్ 15 ప్రజాజ్యోతి:
ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.





శనివారం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి, రాంసాగర్, వడ్డేపల్లి, అనాజిపూర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎక్స్ట్రా ఫౌండేషన్ సాగరంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టపదంగా చేపట్టిన ఎక్సెల్ ప్రాథమిక పాఠశాలలోని మూడవ నాలుగవ ఐదవ తరగతుల్లోని వెనుకబడిన విద్యార్థుల కోసం ఆధారిత సాఫ్ట్వేర్ సహకారంతో విద్యార్థుల స్వయం అభ్యాసనతో వారికి సీక్రెట్ నుండి బి గ్రేడ్ ఏ గ్రేడ్ వారిగా అభ్యాసంలో ముందుకు తీసుకెళ్లడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ, గోవర్ధన్, నిర్మల కుమారి, నర్సింలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

### రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి

మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 15:
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశములు అనుసరిస్తూ జిల్లా



ఎన్నిక అధికారి మరియు జిల్లా కలెక్టర్, మెదక్ గారి ఆదేశాల అనుగుణంగా శనివారం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో రమాదేవి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి ప్రధానంగా ఫారం-6, 7,8 ల గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగినది. ఓటరు జాబితా నిరంతర నమోదు మరియు బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఝరాసంగం మండలంలో లీగల్ అవేర్నెస్ క్యాంపులు

### సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ

జహీరాబాద్, మార్చ్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )
మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఝరాసంగం మండల కేంద్రంలో గల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో మరియు కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. న్యాయ మూర్తి మరియు న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు సాధారణ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించ దానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో నిజజీవితం లో చట్టాల ఉపయోగం, సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయ సేవా సహాయంపై విద్యార్థులకు తెలియ జేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలను కున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ గారు, వైస్ ప్రెసిడెంట్ మానెన్న గారు, సీనియర్ న్యాయవాది పాండురంగా రెడ్డి, న్యాయ వాదులు రుద్రయ్య స్వామి, సయ్యద్ షకీల్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# బంధం బలహీనపడుతుంది

- అమ్మమ్మ కథలు లేవు
- ఆత్మీయ బంధాలు లేవు
- కనుమరుగు అవుతున్న రక్త సంబంధాలు
- బలపడుతున్న ఆర్థిక సంబంధాలు
- మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ్

జగదేవపూర్: మార్చి15(ప్రజాజ్యోతి)
ఎట్లుండే ఊరు ఎట్లయ్యిందో చూడు..అన్నదమ్ములోలె ఉన్నోళ్లం..అడ్డ గోడలతో ప్రేమకు దూరమాయే..బంగారు బంధుత్వం మాయమాయే..డబ్బు బంధాలే మిగిలేను..మనుషులే దూరమాయే అని ఓ కవి చెప్పినట్లు బంధాలు, అనుబంధాలు, ఆత్మీయతలు కనుమరుగు అవుతున్నాయి. బలగం బలం తగ్గిపోతుంది. కుటుంబానికి వ్యవస్థ కూలి పోతుంది. ప్రస్తుతం తీరు ఇలాగే కొనసాగితే..పల్లెల్లో ఓ ఉమ్మడి కుటుంబం..వారి కట్టుబాట్లు గురించి కథలుగా చెప్పుకొనే పరిస్థితి రావొచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అప్పట్లో అనాటి పెద్దలే మ్యారేజ్ బ్యూరోల్లా పెళ్లి



సంబంధాలు కుదుర్చేవారు. ఆ బంధాలు, కుటుంబ వ్యవస్థ పటిష్టతకు చేయూతనిచ్చేలా కష్ట సుఖాలను సంయమనంతో పంచుకునేవి. కానీ ప్రస్తుతం ఒకరికొకరు అర్థం చేసుకుని మెదిలే రోజులు అంతరిస్తూ ఆప్యాయతలకు బదులు ఈర్ష్య భావాలకు బలమేర్పడుతుంది.

### పెద్దాయన మాటల్లో...

వచ్చిన కొడలును కూతురిలా ..ఆమె సైతం అత్తగారింటిని పుట్టినిల్లుగా చూడాలి. ఒకరి మాటను ఒకరు గౌరవిస్తే బాగు.. రోజూ లోపాలు సరిదిద్దుకుంటే ఆ కుటుంబం కలహాలు లేని కాపురంగా సాగుతుంది.

కారణాలు ఇవే

- చిన్న తప్పు అయినా భరించలేని అసహనం. ఓర్పు లేకపోవడం.
- టీవీ, ఫోన్లు ఇతర అన్ లైన్ లో మునిగిపోవడం.
- చిన్న విషయాలకు అలిగి, అయినవారితోనూ దూరంగా ఉండటం.
- ఎవరో ఒకరు నోటి దురుసుతనం, కోపంతో కుటుంబమంతా చెదిరిపోవడం.
- ఆర్థిక విషయాల్లో ఇంటి పెద్దల సలహా తీసుకోకపోవడం.
- మనిషికి మరో మనిషంటే గిట్టనితనం. పెత్తనానికి పోరాటం. ఒంటరితనాన్ని ఇష్టపడటం.
- మధ్యవర్తిత్వం చేసేవారు లేక , ఎవరిష్టానికి వారుండటం.
- కుటుంబ నిర్వహణ అనేది గొప్ప కళ, అది తెలియకపోవడం.
- సోషల్ మీడియాలో జరిగిందే నిజం.ఇంట్లో జరిగేది డ్రామా అన్నట్లు ప్రవర్తించడం.
- ఎవరైనా మరణిస్తే ఒక మెసేజ్ తో చేతులు దులుపుకుంటున్నారు. వారింటిని పలకరించడం లేదు.

## దుర్గా మాతను దర్శించుకున్న పాట్నా హై కోర్ట్ న్యాయమూర్తి

మెదక్ (ప్రజాజ్యోతి ) : ఏడుపాయల వనదుర్గామాత దర్శనానికి పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి శనివారం విచ్చేయగా అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం





పలికారు. ఆలయ ఈవో చంద్రశేఖర్, ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థివశర్మ లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి వనదుర్గ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. న్యాయమూర్తి దంపతులను ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అయన వెంట మెదక్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద,న్యాయవాదులు, సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి

మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 15:
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశములు అనుసరిస్తూ జిల్లా ఎన్నిక అధికారి మరియు జిల్లా కలెక్టర్, మెదక్ గారి ఆదేశాల అనుగుణంగా శనివారం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో రమాదేవి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి ప్రధానంగా ఫారం-6, 7,8 ల గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగినది. ఓటరు జాబితా నిరంతర నమోదు మరియు బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## చిట్కుల్ గ్రామం, ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్

- ఇండ్ల నిర్మాణం పనులు నాణ్యతతో జరిగేలా చూడాలి
- నిర్మాణం పనులు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు





**సంగారెడ్డి, మార్చ్ 15, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** పటాన్చెరువు మండలం, చిట్కుల్ గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇండ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా శిక్షణ పొందిన మహిళా మేస్త్రీలు ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన సిమెంట్ ఇటుకలను ఇండ్ల నిర్మాణంలో వినియోగించుకోవాలన్నారు. దీంతో తక్కువ ధరకు నాణ్యమైన ఇటుకలు లబ్ధిదారులకు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు నిర్మాణం పనులను పరిశీలిస్తూ నిర్మాణం పనులు నాణ్యత జరిగేలా చూడాలని ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ,పి డి చలపతి రావు, తహసీల్దార్ రంగారావు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకు ఓటు శక్తితో రాజ్యాధికార మార్గాన్ని చూపిన మహనీయుడు కాన్షిరామ్

- న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్



**కోహెడ, మార్చి 15(ప్రజా జ్యోతి) :** కోహెడ మండలం చేంచల్ చెరువుపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బహుజనుల హక్కుల కోసం అమరుడైన మాన్యశ్రీ కాన్షిరామ్ 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ, బహుజనులకు ఓటు శక్తి ద్వారా తమ రాజ్యాధికారాన్ని సాధించుకునే మార్గాన్ని చూపిన మహనీయుడు కాన్షిరామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బహుజనులు రాజకీయ చైతన్యం పెంచుకొని ఓటు శక్తిని సద్వినియోగం చేసుకుంటే, అసాధ్యాన్ని సుసాధ్యం చేసుకోవచ్చని, రాజ్యాధికారాన్ని సాధించవచ్చని స్పష్టం చేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని బహుజనులంతా రాజ్యాధికార వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. జయంతి సందర్భంగా కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాన్షిరామ్ చూపిన మార్గంలో బహుజనులు ముందుకు సాగాలని, సమాజంలో సమానత్వం, న్యాయం కలుగజేయడానికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు, పాల్గొన్న గ్రామస్థులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు జేరిపోతుల పోచయ్య, జేరిపోతుల వెంకటేష్, జేరిపోతుల అరుణ్, చెప్యాల రవీందర్, గుండెలి లక్ష్మణ్, గుండెలు రవీందర్, జేరిపోతుల రమేష్, జేరిపోతుల సంపత్, జేరిపోతుల తిరుపతి, జేరిపోతుల ఆంజనేయులు, జేరిపోతుల వెంకటయ్య, కర్రావుల ప్రేమకర్, జేరిపోతుల బాబు, గుండెలి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి డప్పులతో నారాయణఖేడ్‌ను దిగ్బందం చేస్తాం

- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ అలిగే జీవన్



**కల్ ర్ 15.మార్చ. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాదిగలకు ఇవ్వాలని, లేనిపక్షంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ను వెయ్యి డప్పు లతో దిగ్బంధం చేస్తామని నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా అయన తహసీల్దార్ గ్రౌండ్స్ లో ఐదవ రోజు నిరసన దీక్షలో మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకుంటే గ్రామాలలో చైతన్య సదస్సులు నిర్వహించి, వెయ్యి డప్పులతో ఖేడ్ ను దిగ్బ%ళి%దం చేస్తామని, మాదిగలను విస్మరించిన పార్టీలు మనుగడ సాగించాలేవని, రానున్న పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఒడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాగిల్ గిద్ద మండల కన్వీనర్ ప్రకాష్,ఆకుల లింగాపూర్ మాజీ ఎంపిటిసి రాములు, మనూర్ మండల ఉపాధ్యక్షులు కిష్టయ్య, వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు పీరయ్య, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన జి.ఎం.ఆర్ సంస్థ అధ్యక్షుడు మచ్చందర్



**కల్ ర్ 15 మార్చి ప్రజాజ్యోతి. :** సంగారెడ్డి జిల్లాలోని కలేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన కొయ్యల సాయిలు, తల్లి కొయ్యల కాశమ్మ ఇటీవల దీరుగా కాల వ్యాధితో మరణించారు. అట్టి విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి జిమ్మెర ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రపు మచ్చేందర్ బాధిత కుటుంబానికి పరామర్శించారు. కలేర్ మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కృష్ణపూర్, తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రతినిధులు గుర్రపు శ్రీనివాస్, ఆప్త మిత్రులు పరామర్శించిన వారిలో ఉన్నారు ఉన్నారు.

# ఇరిగేషన్ శాఖలో ఇష్టారాజ్యం

◆ కార్యాలయంలో ఖాళీ కుర్చీ దర్శనం ◆ కనిపించని అధికారులు





**తాండూర్ మార్చి 15 ప్రజాజ్యోతి :** తాండూరు ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో విధులు నిర్వహించాల్సిన అధికారులు ఇష్టారజంగా వ్యవహరిస్తున్నారు. ఇరిగేషన్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఎవరు కూడా అందుబాటులో ఉండడం లేదని పలువురు రైతులు సైతం చెప్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రాజెక్టులు చెరువుల నుంచి సాగునీరు ప్రణాళిక చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయకట్టు రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాల్సిన అధికారులు అందుబాటులో లేకపోవడంతో పంటల సాగుపై రైతులు అయోమయానికి గురవుతున్నారు. తాండూరు సబ్ డివిజన్ పరిధిలో గల జుంటుపల్లి, అల్లాపూర్, శ్రీ రాములవారి ప్రాజెక్టులను అభివృద్ధి పరచడం కోసం గత ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా లక్షలాది రూపాయలు ప్రభుత్వ సొమ్మును ఖర్చుపెట్టి రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించాలన్నదే లక్ష్యంగా అభివృద్ధి పరిచారు. ప్రాజెక్టులు, చెరువుల వద్ద చేపట్టిన అభివృద్ధి పనులు నాసిరకంగా ఉండడంతో కొద్దికాలంలోనే అవి శిథిలవస్థకు చేరుకున్నాయి. చెరువులు ప్రాజెక్టులలో నీరు అధికంగా నిలువ ఉండడంతో భూగర్భ జలాలు పుష్కలంగా ఉంటాన్నది ప్రభుత్వ లక్ష్యంగా పనిచేశారు. అదేవిదంగా తాండూర్ పట్టణం నుండి ప్రవహించే కాగ్న నది పై చెక్ డ్యామ్ లను నిర్మించేందుకు కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. పెద్దేముల్ మండలం మంచన్ పల్లి,తాండూర్ ఖాంజాపూర్, చంద్రవంచ, గ్రామాల సమీపంలోని కాగ్న నదిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ పనులు మొదలు పెట్టకపోవడంతో రానున్న వర్షాకాలంలో పనులు ఎలా చేస్తారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. కొత్తగా మంజూరైన చెక్ డాముల నిర్మాణం పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 15 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై కనీస అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఆవేర్ నెస్ ఎస్సై నరసింహారావు అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల పేరెంట్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తవిటి రాజేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి ట్రాఫిక్ అవేర్నెస్ ఎస్సై నరసింహారావు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమకు ఎన్ని పనులు ఉన్నా పిల్లల కదలికలను ఒక కంట కనిపెట్టాలన్నారు. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి యాప్ లను తల్లిదండ్రులు వాడడం వలన విద్యార్థులు వాటికి అలవాటుతో సైబర్ నేరగాళ్లు పంపే లింకులను యాక్సెప్ట్ చేసి సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించుకున్న డబ్బు అంతా పోగొట్టుకునే ప్రమాదం ఉందన్నారు. మైనర్ విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియకుండా టు వీలర్ వాహనాలను బయటకు తీస్తున్నారని దీనివలన ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకుంటే తల్లిదండ్రులకు సైతం చట్టరీత్య శిక్ష తప్పదు అన్నారు. సైబర్ నేరాలు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు వనస్థలిపురం లోని పార్కులో అవగాహన కల్పించేందుకు స్కూల్ విద్యార్థులను అక్కడికి తీసుకు వస్తే విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని స్కూల్ సిబ్బందికి తెలిపారు. ఇన్స్పెక్టర్ జోసెఫ్ సూచనల మేరకు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ కిరణ్,రామ్మోహన్ రెడ్డి, శ్రీదేవి,భాగ్యమ్మ, శ్రీనివాస్, మురళీకృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది లక్ష్మీనారాయణ, రమేష్, నరసింహ,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బోధనలో కృత్రిమ మేధా వినియోగం వల్ల

# విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడతాయి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ముత్తంగి ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మే ఆధారిత బోధన అభ్యసన ను ప్రారంభించిన కలెక్టర్




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (మార్చి15) :** కృత్రిమ మేధా ఆధారిత బోధనా అభ్యసన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ముత్తంగి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అభ్యసన ప్రక్రియలో కృత్రిమ మేధాను వినియోగించడం వల్ల బోధన సులువు అవుతుందని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయని అన్నారు. బోధన అభ్యసన ప్రక్రియ లో నూతన పద్ధతుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు క్రింద ముత్తంగి ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధా ఆధారిత బోధన అభ్యసన ప్రక్రియలను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 33 పాఠశాలల్లో ఈరోజునుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు అందరితో సమానంగా చదువుకునే సామర్థ్యాన్ని అందించే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ఈ పథకం అమలు చేయనున్న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం మరియు హెడ్ సెట్‌లు అందించడం జరిగిందన్నారు. ఈ పథకం విజయవంతంగా కొనసాగడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలపై సమీక్షించారు. తల్లిదండ్రులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు . పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫారం, మధ్యాహ్న భోజనం కంప్యూటర్ విద్య ఇంటరాక్టివ్ ప్లాంట్ ప్యానెల్స్,ద్వారా విద్య బాలికలకు ఆత్మరక్షణకు కరటి లాంటి విద్యలు పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్ అందజేయడం తదితర సౌకర్యాలు గురించి కలెక్టర్ విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉపాధ్యాయులపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎమ్ అనురాధ,సీఎంవో కే వెంకటేశం,మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు సభ్యులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమే ఆ జన్మకు సార్థకత

దిల్సుఖ్ నగర్ జోన్ ఏజీఎం టి.సతీష్



**అబ్దుల్లాపూర్మెట్ మార్చి15 (ప్రజాజ్యోతి) :** జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకున్నప్పుడే ఆ జన్మకు సార్థకత చేకూరుతుందని శ్రీ చైతన్య దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం టి.సతీష్ అన్నారు. తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తల్లిదండ్రులకు పాదపూజ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సతీష్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం గొప్ప విషయమని, తల్లిదండ్రుల గొప్పదనాన్ని చాటి చెప్పేలా విద్యార్థులకు సాంప్రదాయాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసిందని,అందులో భాగంగానే తల్లిదండ్రుల గొప్పదనం పిల్లలకు తెలిసేలా ఇలాంటి అరుదైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పసిడి కలశాలతో పాదపూజ చేసుకోగా తల్లిదండ్రులు వారికి దీవెనలు అందించారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి శమంతకమణి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పూర్వ విద్యార్థుల నుండి ఎన్నో నేర్చుకోవాల్సి ఉందని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యా బోధన చేసి మనకు జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను మన తుది శ్వాస వరకు గుర్తించుకోవాలన్నారు. తల్లిదండ్రులు గురువుల విలువలను గుర్తించని చదువు వ్యర్థమని, చదువుకు సంస్కారం తోడైనప్పుడే ఆ మనిషి జన్మకు సార్థకత చేకూరుతుందని అన్నారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎం. వెంకట్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎస్. జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ జి. సోమేశ్వరి, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రీతి శ్రీ వాస్తవ, ఏవో శేఖర్, డీన్ శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతికి తల్లిదండ్రుల పాత్ర కీలకం

- ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ




**పరిగి, మార్చి 15 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు వారి విద్యా ప్రగతికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ఇంటిదగ్గర తమ పిల్లల విషయంలో సరైన విధంగా చర్యలు తీసుకోవాలని పిల్లల ముందు మార్గదర్శకంగా, ఆదర్శవంతంగా ఉండాలని పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు. ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ తెలియజే శారు. శనివారం నావిద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే యంగ్ ఓడియేటర్స్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు వర్కులు ప్రదర్శన ఇంగ్లీషులో ఉపన్యాసములు యాక్షన్, డ్రామా ప్రదర్శనలు నిర్వహించారు విద్యార్థుల ప్రదర్శనను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ నర్సింలు, రాజు, శిక్షణా ఫౌండేషన్ మెంటర్ హనుమంతు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీలకు మద్దతుగా ఉంటాం

సినీ హీరో సుమన్



**శేరిలింగంపల్లి, మార్చ్ 15 (ప్రజాజ్యోతి):** బీసీలకు మద్దతు సినీ యాక్టర్ సుమన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన బీసీఐకి వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్, సంధన వేణి మహేందర నాథ్ యాదవ్ సౌధాని భూమన్న యాదవ్. ఈ సందర్భంగా బీసీలకు మద్దతుగా అండగా ఉంటానని సినీ హీరో సుమన్ మాట్లాడుతూ... బీసీలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని బీసీల బలోపేతానికి నేను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మరియు ఆంధ్రప్రదేశ్లో బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పనకై మీ మద్దతు కావాలని కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ మేము సైతం బీసీలకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము బీసీల హక్కులకై పోరాటంలో భాగస్వాములమైతామని అన్నారు నాయకులు టీఎస్ జిఎం టీవీఎస్ రాష్ట్ర సలహాదారి జాతీయ బీసీ కౌన్సిల్ మెంబర్ మహేంద్ర నాథ్ యాదవ్ సర్పంచుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవులు పాల్గొన్నారు.

## ఘనంగా హలో కిడ్స్ ప్రీస్కూల్ ప్రారంభం

- డా. హను మాండ్ల రఘుపతి రెడ్డి



**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి :** వనస్థలిపురం: బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హలో కిడ్స్ ప్రీస్కూల్ ను నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి, ఎల్. శివ శంకర్ రెడ్డి, డి. శ్రవణ్ కుమార్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి మాట్లాడుతూ మీ పిల్లల కోసం సరైన ఫ్రీ స్కూల్ ను ఎంచుకోవడం అనేది వారి భవిష్యత్తు విద్య మరియు అభివృద్ధికి పునాది వేసే కీలకమైన నిర్ణయం అని అన్నారు ఉత్తమమైన ఎంపిక చేసుకోవడం చాలా కష్టం మీ నిర్ణయం తీసుకునే ప్రక్రియ సులభతరం చేయడానికి ఫ్రీ స్కూల్ ఏర్పాటు చేశామని ఈ ప్రీ స్కూల్లో రెండు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ప్రీ స్కూల్ కు వచ్చే విద్యార్థులకు యూకేజీ వరకు మెరుగైన ఆంగ్ల బోధనతో పాటు సులువుగా అర్థమయ్యేలా అక్షర మాల, కలర్ ఫుల్ వాల్ రైటింగ్స్, ఛాయా చిత్రాలు తదితర వసతులు సమకూర్చామన్నారు. విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు ప్రీస్కూల్ దోహదపడనుందని నిర్వాహకులు తెలిపారు. తమ స్కూల్లో అనుభవజ్ఞులైన టీచర్లు, ఆయాలు ఉన్నారని, విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు మరియు స్కూల్ వాతావరణం చెట్లు, పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు డా. హనుమాండ్ల రఘుపతి, ఎల్. శివ శంకర్ రెడ్డి, డి. శ్రవణ్ కుమార్ ఉపాధ్యాయులు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఫార్మసీ హబ్ మెడికల్ షాప్ ప్రారంభం

- మాజీ కార్పొరేటర్ ముద్ద గౌని లక్ష్మీ ప్రసన్న



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఎల్బీనగర్ పరిధిలోని వనస్థలిపురం గణేష్ టెంపుల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మసీ హబ్ మెడికల్ షాప్ ను మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. నాణ్యమైన మందులు, సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినియోగదారులను చిరునవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనాలన్నారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ నిర్వాహకులు నీలకంఠం నాగార్జున, మల్లికంటి ఆంజనేయులు మాట్లాడుతూ తాము ఇంతకుముందు నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో రెండు షాపులు నిర్వహిస్తున్నామని, అక్కడ ప్రజలు తమను బాగా ఆదరిస్తుండడంతో, హైదరాబాద్ లో తమ వ్యాపారం విస్తరించాలని నిర్ణయించుకుని వనస్థలిపురం గణేష్ టెంపుల్ వద్ద 3వ బ్రాంచ్ ప్రారంభించామని తెలియజేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా తమ కస్టమర్లకు అన్ని రకాల మందులపై 20 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ సిబ్బంది వివిధ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నీ మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మపురి కోర్ట్ ఏ జి పి ఇమ్మడి శ్రీనివాస్



ధర్మపురి (మార్చి 15)ప్రజా జ్యోతి : జగిత్యాల జిల్లా ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నూతన ఏ జి పి గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నీ కలిసి లక్ష్మీనరసింహా స్వామి వారి చిత్ర పటం,స్వామి వారి ప్రసాదం అందజేసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## 122 మంది పిల్లలకు సహాయ ఉ పకరణాల పంపిణీ

### ... విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి–15: జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల 122 మంది పిల్లలకు సహాయ ఉ పకరణాలను పంపిణీ చేయడం జరిగిందని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద తెలిపారు. శనివారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి



గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలింకో సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉ పకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద మాట్లాడుతూ, 122మంది అర్హత కల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని అన్నారు. సహాయ ఉపకరణలలో వీల్ చైర్లు, ట్రై సైకిల్లు, చెవిటి మిషన్లు రోలాటర్, టి.ఎల్.ఎమ్ కిట్లు మొదలైన ఉ పకరణాలు ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా , సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్ లు కవిత , ఎండి అజీమ్ , మండల విద్యాధికారి శ్రీ రాజయ్య , గర్రేపల్లి ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, అన్ని మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు, ఉ పకరణాలు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ & ఆర్ కాలనీలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**త్రాగునీటి సమస్య పరిష్కారానికి సింగరేణి కృషి చేయాలి**

**రోడ్డు, కాల్వల మళ్ళింపు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి: 15: సింగరేణికి సంబంధించి లద్నాపూర్ ఆర్ %\&% ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ 2, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, లద్నాపూర్ గ్రామంలో ఉన్న ఇండ్ల క్రింద ఉన్న 88 ఎకరాల భూమిని సైతం తప్పనిసరిగా సింగరేణి కు





అప్పగించాల్సి ఉ ఒటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లద్నాపూర్ గ్రామ ఆర్ %\&% ఆర్ కాలనీ వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు మళ్లింపు, నీటి పారుదల శాఖ కాల్వల మళ్ళింపు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. లద్నాపూర్ గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో రాబోయే శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సమస్య లేకుండా సింగరేణి అధికారులు చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిసెంబర్ 4, 2024 నాడు వచ్చిన స్వల్ప భూకంపం వల్ల పెద్దపల్లి మంథని రోడ్డు, కాల్వలో చిన్న క్రాక్స్ ఏర్పడ్డాయని, వీటిని సరి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,సింగరేణి ఆర్జి 3. జిఎం సుధాకర్ రావు, ఈఈ ఆర్ %\&%బీ భావ్ సింగ్, రామగిరి తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 15: పెద్దపల్లి జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైనవెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారాబ్యాంకింగ్, ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే.రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు మార్చ్ 15వ తేదీ నుంచి ఏప్రిల్ 08వరకు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణకు బీసీ – ఎ,బి, డి కి చెందిన ,డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల వయసులో ఉన్న అభ్యర్థులు అర్హులనీ, అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో 2.00 లక్షల లోపు ఉ ఒడాలని. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను తేదీ 12-04-2025 న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామనిచెప్పారు. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మందిని అభ్యర్థులను ఎంపిక చేస్తామని సూచించారు శిక్షణ అనంతరం ప్రైవేట్ బ్యాంకుల్లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ సంప్రదించాలని సూచించారు.

## మాదిగ నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది

- తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష.
- దేనికైనా తెగిస్తామని హెచ్చరించిన ఎమ్మార్పీఎస్.
- అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.
- ఎస్సీ వర్గీకరణ జరగకుండానే

(ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట, మార్చి, 15. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన దీక్షలు చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపడుతామని శాసనసభ సాక్షిగా మాట్లాడిన మాటలకు విలువ లేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మాటలతో మభ్యపెట్టి ఉ న్న ఉద్యోగాలు మాలలకు దోచిపెట్టి నమ్మిన జాతికి రేవంత్ రెడ్డి నమ్మకద్రోహం తలపెట్టిండని ఎమ్మార్పీఎస్ నాయకులు మండిపడ్డారు. ఇప్పటికే తాము అన్ని విదాలుగా నష్టపోయామని మళ్లీ ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ మరింత నష్టానికి గురిచేసిందని, మాదిగలే కాకుండా మెజార్టీ ఎస్సీ కులాలకు ఉద్యోగాలు దక్కనీయకుండా ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి విడుదల చేస్తున్న వివిధ ఉద్యోగ పరీక్ష ఫలితాలకు కూడా వర్గీకరణ వర్తించేలా ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాన్నియమాకాలు





చేపట్టాలని కోరారు. ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాలను సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి అని డిమాండ్ చేసారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరికలు జారీ చేశారు ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ముక్క దేవయ్య, రాజేష్, ప్రధాన కార్యదర్శి బక్కి నర్సయ్య, ప్రచార కార్యదర్శి టీ నర్సయ్య, కార్యదర్శి సిరిసిల్ల రాజయ్య, పట్టణ అధ్యక్షులు కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు సోమారపు బాలరాజు, సీనియర్ నాయకులు కుల పెద్దమనుషులు ప్రహ్లాద్, సోమారపు లక్ష్మణ్, సుధాకర్ జే.దేవయ్య, కానాపురం అంజయ్య, తిరుపతి, మల్లేష్, కొడముంజ దేవరాజ్, నర్సయ్య, దేవరాజు, దళిత నాయకులు అందే సుభాష్, తదితరులు పాల్గొన్నారు..

## పెద్దమ్మతల్లి విగ్రహానికి 3,65,116 విలువచేసే ఆభరణాలను అందజేసిన యూత్ సభ్యులు..

### పల్లకిలో అమ్మవారి ఆభరణాలతో డప్పు చప్పుల్లతో ర్యాలీ...

చిగురుమామిడి మార్చి 15(ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం





నవాబుపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి పెద్దమ్మతల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్రహనికి చేయించిన ఆభరణాలను విగ్రహ ప్రతిష్టలో శనివారం అందజేశారు. 3లక్షల 65వేల నూటపదహారు రూపాయల విలువచేసే అమ్మవారి విగ్రహం,చీర,పుస్తెమట్టెలు,ముక్కుపుడక,వెండి కిరీటం,శంకు చక్రాలు,గధ,త్రిశూలం చేయించి తమ యూత్ తరపున అందజేసినట్లు యూత్ సభ్యుడు బొల్లి తిరుపతి చెప్పారు. అమ్మవారి ఆభరణాలను పల్లకిలో బస్టాండ్ నుండి ఆలయం వరకు డప్పు చప్పులతో నృత్యాలతో ఆలయం వద్దకు చేరుకున్నారు. భవిష్యత్తులో పెద్దమ్మతల్లి జాతరను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు పెద్దమ్మతల్లి యూత్ సభ్యులమంతా ముందుంటామని వారు చెప్పారు. పెద్దమ్మ తల్లికి ఆభరణాలు అందించే పుణ్యం తమకు దక్కినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఆభరణాలను చేయించిన పెద్దమ్మతల్లి యూత్ అసోసియేషన్ సభ్యులను గ్రామస్తులు,కుల పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బొల్లి తిరుపతి,నూనె శ్రీకాంత్,బొల్లి శ్రీకాంత్,పిల్లి ప్రశాంత్,పిల్లి సాయి కృష్ణ,గూళ్ళ అనిల్,బొల్లి శ్రీనివాస్,పోలవేణి సాగర్,బొల్లి వినయ్,గూళ్ల నవీన్,మౌటం రవీందర్,గూళ్ళ సాయికుమార్,గజ్జల హరీష్,కుంభం నవీన్,గూళ్ళ శ్రీకాంత్,తిప్పరవేణి చంద్రమౌళి,బొల్లి కళ్యాణ్,గూళ్ల రాజు,పిల్లి రమేష్,మౌటం కుమార్,కుంభం కిరణ్,పిల్లి చంద్రకాంత్,గూళ్ల హరీష్,ముదిరాజ్ ఆడబిడ్డలు సభ్యులు కుల పెద్దలు పాల్గొన్నారు. రవీందర్,గూళ్ళ సాయికుమార్,గజ్జల హరీష్,కుంభం నవీన్,గూళ్ళ శ్రీకాంత్,తిప్పరవేణి చంద్రమౌళి,బొల్లి కళ్యాణ్,గూళ్ల రాజు,పిల్లి రమేష్,మౌటం కుమార్,కుంభం కిరణ్,పిల్లి చంద్రకాంత్,గూళ్ల హరీష్,ముదిరాజ్ ఆడబిడ్డలు సభ్యులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## పదో తరగతి బాలికలందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తాం

- హాస్టళ్ల లో బాలికలకు సదుపాయాలు కల్పిస్తాం
- ఆడపిల్లల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో,మార్చి 14, (ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతూ సైకిల్ అవసరం ఉన్న బాలికలు అందరికీ సైకిళ్లను అందిస్తామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా వందమంది ప్రభుత్వ పాఠశాల బాలికలకు సైకిళ్లను అందజేశారు. కరీంనగర్ లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. బాలికలకు



సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆడపిల్లలు భారం కాదని కుటుంబానికి, సమాజానికి భరోసా అని అన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి వివాహం అయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కిశోర శక్తి, భేటీ బచావో భేటీ పడావో, జన్మోత్సవ్, ముద్ర యోజన వంటి పథకాల ద్వారా ఆడపిల్లలకు అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు పండగ వాతావరణం లో ఉంటుందని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్ అందిస్తామని తెలిపారు. బాలికల హాస్టల్ లో వాషింగ్ మిషన్ వంటి ఉపకరణాలు అందిస్తామన్నారు. భేటీ బచావో బేటి పడావో లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. అంతకుముందు ఇక్కడ పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా పాఠశాలకు దూరంగా ఉండి సైకిల్ లేని వారిని గుర్తించి వంద మందికి సైకిల్ అందజేస్తున్నామని అన్నారు. ఇందులో 30 సైకిళ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందజేసిందని అన్నారు. జిల్లాలో స్నేహిత కార్యక్రమం ద్వారా కెరియర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, సంక్షేమ పథకాలపై బాలికలకు అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అంధుల పాఠశాలలో వాషింగ్ మిషన్లు అందించామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి మధ్యలో ఆపేసిన 110 మంది విద్యార్థులు గుర్తించి వారందరికీ పరీక్ష రాయించామని, 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని అన్నారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఆడపిల్లల స్వీయ రక్షణకు పోలీస్ శాఖ తరఫున అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆడపిల్లలకు విద్య ఎంతో అవసరమని, చదువుతో బాలికలు తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా బాలికలు ప్రదర్శించిన నాటకాలు, నృత్యాలు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఎస్బిఐ ఏజిఎం ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 122 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాల పంపిణీ...

### విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద

సుల్తానాబాద్ మార్చి 15 (ప్రజా జ్యోతి)

జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల 122 మంది పిల్లలకు సహాయ ఉ



పకరణాలను పంపిణీ చేయడం జరిగిందని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద తెలిపారు.
శనివారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలింకో సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉ పకరణాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద మాట్లాడుతూ,122మంది అర్హత కల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని అన్నారు.సహాయ ఉపకరణలలో వీల్ చైర్లు, ట్రై సైకిల్లు, చెవిటి మిషన్లు రోలాటర్, టి.ఎల్.ఎమ్ కిట్లు మొదలైన ఉ పకరణాలు ఉన్నాయని తెలిపారు.
ఈకార్యక్రమంలో జిల్లా , సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్ లు కవిత , ఎండి అజీమ్ , మండల విద్యాధికారి శ్రీ రాజయ్య , గర్రేపల్లి ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, అన్ని మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు, ఉపకరణాలు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా పీపీఈ కిట్స్ ధరించాలి

### .... అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 15 : పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా పీపీఈ కిట్స్ ధరించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఎన్ టి పి సి లోని ఈడిసి ఆడిటోరియంలో రామగుండం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న





పారిశుధ్య కార్మికులకు వస్తువులు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా సర్వేక్షన్ క్యాటగిరి వారిగా మార్క్ లను వివరించారు. పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా పీపీఈ కిట్స్ ధరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
పీ.పీ.ఈ. కిట్స్ ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలు, అనర్థాలను అదనపు కలెక్టర్ వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పారిశుధ్య కార్మికులకు అవసరమైన వస్తువులు, చీరలు, టవల్స్ ను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ రుక్మిణిల కళ్యాణ మహెూత్సవం

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 15

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల కృష్ణ ఆలయంలో శ్రీకృష్ణ రుక్మిణి ల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని యాదవ



సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు మాజీ ఎంపీపీ మాజీ ఎంపీపీలు గోపగాని సారయ్య గౌడ్ నూనేటి సంపత్ కుమార్ ఓదెల మాజీ జడ్పిటిసి గంట రాములు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి
మాజీ వైస్ ఎంపీపీ జూకాంటి శిరీష అనిల్ కుమార్
మాజీ ఎంపిటిసి బంగారు రమేష్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ లు ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు
ఈ కార్యక్రమంలో అల్లంల దేవేందర్ యాదవ కులస్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )15. శనివారం, జిల్లా కేంద్రం మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను





ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అంచనా వేశారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి గృహ నిర్మాణ శాఖ మాణిక్యం, , ఈ.ఈ పి ఆర్ నరసింహులు, డి .ఈ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సప్న జనరల్ , ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ పట్టణంలో యాచాం గుండయ్య లక్ష్మణ్ నూతన భవనంలో ఏర్పాటు చేసిన స్వప్న జనరల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ శనివారం ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వప్న జనరల్ స్టోరీ యజమాని గుండయ్య మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సన్మానించి వెంకటేశ్వర స్వామి మెమొంటోను అందజేశారు. అనంతరం తన మనవడి కోసం చేతక్ బ్యాటరీ స్కూటర్,టెడ్డీబేర్ని కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బట్టి





జగపతి,కృష్ణారెడ్డి, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, లింగారెడ్డి, కృష్ణ గౌడ్, మాయ. మల్లేశం, సోములు, శంకర్, మధు, మహ్మద్, రఘు మరియు ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, పాపన్నపేట మండలం తాజా మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి. జగన్, తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

### అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ

హైదరాబాద్,మార్చి 15(ప్రజాజ్యోతి): తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు.అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.

'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై స్పందించే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

### -ఎమ్మెల్యే వెంకట్రావు -జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి

భద్రాచలం, మార్చి 15: భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో జర్నలిస్ట్ ఫెడరేషన్ బలంగా ఉందని, జర్నలిస్టుల



సమస్యలపై పోరాడుతుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి కర్రా అనిల్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంకట్రావు



మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ జర్నలిస్టుల సంఘం చాలామంది జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం ఉండకుండా ప్రజల పక్షం, పాత్రికేయుల పక్షం ఉండాలన్న లక్ష్యంతో ఫెడరేషన్ జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ నెంబర్ వన్ జర్నలిస్టు యూనియన్ గా బలపడుతుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో కంటే ఈసారి ఫెడరేషన్ సభ్యత్వం రెట్టింపు కావాలని ఆయన సూచించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కర్రా అనిల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు డి.రవికుమార్, జిల్లా నాయకులు మధులిక,కటారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత సిఎం రేవంత్ రెడ్డి

- నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం
- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే నా లక్ష్యం
- సంవత్సర కాలంలోనే 800 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు
- రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదు
- నేడే 50వేల మందితో భారీ బహిరంగ సభ
- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్ పూర్ ప్రతినిధి, మార్చి 15 ( ప్రజాజ్యోతి ) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో నేడు 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 12:00 గంటలకు స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా 50 వేల మందితో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు, ఈ సభను నియోజకవర్గ ప్రజలు, మహిళలు, రైతులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయి అగ్రిమెంట్లు కూడా అయ్యాయని, శంకుస్థాపన చేసిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ప్రారంభం అయిన పనులను 18 నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల పైచిలుకు నిధులు కేటాయించారాని, ఇంత పెద్ద మొత్తంలో ఏ నియోజకవర్గానికి నిధులు మంజూరు కాలేదని ఇది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనమని తెలిపారు. 200 కోట్ల రూపాయలతో జాఫర్గడ్ మండలం కోనాయిచలం శివారులో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్. స్టేషన్ ఘనపూర్ లో 46 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన.148 కోట్ల స్టేషన్ ఘనపూర్ నుండి నవాబు పేట వరకు దేవాదుల కోట్లతో కెనాల్ సీసీ లైనింగ్ నిర్మాణం. 26 కోట్లతో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా 22 శాఖలకు సంబంధించిన కార్యాలయాలతో నిర్మించనున్న రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్. 50 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని అంతర్గత రోడ్ల నిర్మాణం. 30 కోట్లతో డిగ్రీ కళాశాల.10 కోట్లతో కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు.ఆర్ అండ్ బి రోడ్ల వెడల్పు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 250 కోట్ల రూపాయలు.35 కోట్లు ఇంటర్నల్ డ్రైనేజీ, మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు 100 కోట్లు.15 కోట్లతో ఘనపూర్ నుండి తాటికొండ మీదుగా మల్లన్న గండి వరకూ పి ఆర్ రోడ్ల నిర్మాణం. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికి భారీ జన సమీకరణతో కృతజ్ఞతలు తెలపనున్నట్లు వెల్లడించారు. కావున ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 800 వందల మంది పోలీస్ బందోబస్త్ తో భద్రతా ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని, సభకు తరలి వచ్చే వారికి అధికారులు వాటర్, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ పాకెట్లు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 18 నెలలు కాలంలోనే ఇన్ని అభివృద్ధి పూర్తి చేస్తామని కడియం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, రాజేష్ నాయక్, ఆన్నం బ్రహ్మారెడ్డి, రజాక్ యాదవ్, నాగరబోయిన శ్రీరాములు, పోశాల కృష్ణ, నీరటి ప్రభాకర్, దశరథ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## జన జీవనంలోకి మావోయిస్టులు

మొదటిపేజీ తరువాయి..

వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని



ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈరోజు మాకు ముఖ్యమైన రోజు. 64 మంది మావోయిస్టులు వారి ఉద్యమాన్ని వదిలేసి, జన జీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. వీరిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున ఇస్తున్నాం. మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరుతున్నామని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## రన్యారావు సవతి తండ్రి రామచంద్రకు చిక్కులు

### బలవంతపు సెలవుపై పంపించిన ప్రభుత్వం

బెంగళూరు,మార్చి15(ప్రజాజ్యోతి): బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావు సవతి తండ్రి, సీనియర్ పోలీసులు అధికారి కె.రామచంద్రావు చిక్కుల్లో పడినట్టే కనిపిస్తోంది. కర్ణాటక స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డీజీరించింది. తక్షణం ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు ఉన్నతాధికారులు ప్రకటించారు. అయితే ఆయనను కంపల్సరీ లీవుపై పంపడం వెనుక కారణాలు ఏమిటనేవి వెంటనే తెలియలేదు. ఈ నెల ప్రారంభంలో రన్యారావు దుబాయి నుంచి బెంగళూరు కెంపెగౌడ విమానాశ్రయానికి చేరుకోగానే డీఆర్ఐ అధికారులు ఇటీవల అడ్డుకుని, అక్రమంగా తీసుకువస్తున్న 14.8 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాను దుబాయ్, అమెరికా, యూరప్ దేశాల్లో పలుమార్లు పర్యటించినట్టు డీఆర్ఐ విచారణలో తొలుత అంగీకరించిన రెన్యారావు.. తనను అక్రమంగా ఇరికించారని, తాను అమాయకురాలినని చెప్పారు. ఈ నేపథ్యంలో డీఐఆర్ఐ సమాచారంతో సీబీఐ సైతం దర్యాప్తు బృందాన్ని బెంగళూరు పంపింది. ఎయిర్ పోర్ట్ అధికారులు, సిబ్బంది ఎవరైనా రన్యారావుకు సహకరించారా అనే కోణం నుంచే కాకుండా, డీజీపీ కె.రామచంద్రరావు ప్రమేయంపై కూడా దర్యాప్తు సంస్థలు విచారణ చేస్తున్నాయి. కాగా, రన్యారావు అరెస్టు వెలుగుచూసిన వెంటనే దీనిపై రామచంద్రరావు స్పందించారు. తనకు కూడా మీడియా వార్తలు చూసిన తర్వాతే అరెస్టు విషయం తెలిసిందని, తాను కూడా అందరిలాగానే దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని చెప్పారు. రన్యారావు తమతో ఉండటంలేదని, తన భర్తతో వేరేగా ఉంటోందని, వారి మధ్య ఏదైనా కుటుంబ సమస్యలు ఉండవచ్చని అన్నారు. అంతకుమించి చెప్పేదేమీ లేదన్నారు. ఈ క్రమంలోనే రామచంద్రరావుపై వినిపిస్తు?న్న ఆరోపణలపై విచారణకు ఒక అధికారిని కూడా కర్ణాటక ప్రభుత్వం నియమించింది. తాజాగా, ఆయనను 'కంపల్సరీ లీవు'పై వెళ్లాలనే ఆదేశాలు జారీ అయినట్టు ప్రభుత్వం తెలిపింది. రామచంద్రరావు ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలను అడిషనల్ డెరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రిక్రూట్‌మెంట్) కెవీ శరత్ చంద్రకు అప్పగించారు.

## విద్యార్థులు కలను సాకారం చేసుకోవాలి - ఎంఈఓ జగన్

టేకులపల్లి, మార్చి 15, ప్రజాజ్యోతి: తల్లిదండ్రులు బాల్యం నుంచే పిల్లల భవిష్యత్తు గురించి కలలు కంటూ ఉంటారు అని , ఆ కలలను సాకారం చేయాల్సిన పిల్లలపై ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి జగన్ అన్నారు. శనివారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో



ఎన్నో రీతుల్లో పిల్లలు తమ భవిష్యత్తు కలలను సాకారం చేసుకునే ఆలోచనలను ఆచరణ సాధ్యం చేస్తూ, వారు ఏమి కావాలనుకుంటున్నారో ఆ ఫ్యాన్సీ డ్రస్సులను ధరించి సమావేశానికి హాజరయ్యారు. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు తమ భవిష్యత్తు గురించి ఫ్యాన్సీ డ్రెస్సులు ధరించి చెప్పుకున్నారు.డాక్టర్ లుగా,కలెక్టర్ లుగా, టీచర్స్ గా,రైతులుగా,పోలీస్ లుగా వివిధ రంగాల్లో స్థిరపడి సమాజానికి సేవ చేస్తాము అనీ విద్యార్థులు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ జగన్ హాజరై ఈ వారు మాట్లాడుతూ తాను కూడా జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించానని,ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి ఈరోజు ఈ స్థాయిలో వున్నాను అని వారు అన్నారు.పిల్లల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా తల్లిదండ్రులు వారికి అండగా నిలిచి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారిని ముందుకు నడిపించాలని సూచించారు. అప్పుడే సమాజంలో ఉత్తమ పౌరులు తయారవుతారు అన్నారు. ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ హారిక, ప్రముఖ న్యాయవాది అడపాల మహాలక్ష్మి, టేకులపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ భాస్కర్, బొమ్మనపల్లికి చెందిన ప్రముఖ రైతు నారందాసు బిక్షమయ్య లు తమ స్వీయ అనుభవాలను, తాము జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు, అయినప్పటికీ వాళ్ళు ఆయా,రంగాల్లో స్థిరపడిన తీరు తీరుతెన్నులను పిల్లలకు తల్లిదండ్రులకు విశదీకరించారు. హెచ్.ఎం, ఎం.జ్యోతిరాణి సారధ్యంలో విద్యార్థులు వివిధ అంశాలలో కనబరిచిన ప్రతిభ కు గుర్తుగా సర్టిఫికెట్ లు బహుమతులను విద్యార్థులకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొగాకు లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం మంగీలాల్, టీచర్స్ జర్పుల పద్మ, నీరజ షారోన్, సీఆర్పీ అబ్బయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తతి ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదని, డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967